AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 21 | ఆదివారం 20, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

వార్త 2లో



# రెచ్చగొట్టేటోళ్ల ఉచ్చులో పడొద్దు

- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు
- వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు
- ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు
- గ్రూప్-1 పరీక్షలు యధాతథంగా సాగతాయి
- మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ

బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రేవంత్ సర్కార్‌కు బండి అండ

- ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు
- మద్యం ధరలపై ధ్యాస తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

వార్త 2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.



# బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

## 42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# కేటీఆర్.. అతిగా అరవకు

- కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
- ఫోన్ ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ నిజామా కాదా?
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

వార్త 2లో

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.





# పదేండ్లు చేయలే... చేస్తుంటే అడ్డంకి

- మూసీకి అడ్డుపడితే.. ఉద్యమమే
- పోరు గడ్డ... నల్గొండ
- అడ్డుపడితే కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫాంహౌజుల మట్టడి
- మూసీ శుద్ధీకరణకు పూనుకున్న సీఎంకు ధన్యవాదాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2

# పోలీసుల అదుపులో బండి..

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

గ్రూప్ 1 అభ్యర్థులతో కలసి సచివాలయానికి వెళుతున్న పోలీ సులు బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన విరమించమని పోలీసులు కోరినప్పటికీ బండి నిరాకరిం చడం తో పోలీసులు బలవంతంగా కారులో ఎక్కించి ఆయన తరలిం చారు. ఇక ఈ అందోళనలతో అశోక్‌నగర్, గాంధీనగర్‌లోని వీధులన్నీ విద్యార్థులు, పోలీసులతో కిక్కిరిసిపోయాయి.



# గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ట బందోబస్తు

## హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డిజిపి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏ ర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు.



# రేవంత్ సర్కార్‌కు బండి అండ

## ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు

## ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

## మద్యం ధరలపై ధ్యాస తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పెంచుకో - దంచుకో - పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శించారు.

# కేటీఆర్..అతిగా అరవకు

## కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే

## ఫోన్ ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ నిజామా కాదా?

## గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా?

## బండి సంజయ్‌కు గ్రై పరీక్షల గురించేం తెలుసు

## రేవంత్ రెడ్డి కావాలనే డ్రామాలు ఆడుతున్నారు

## రైతుభరోసా ఇవ్వనందుకు

## నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రూప్ -1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం హీనంగా చూస్తోందని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.... గ్రూప్-1 అభ్యర్థులు ఈ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు అని చెప్పారు.కనీసం సుప్రీంకోర్టు ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకైనా ప్రభుత్వం వేచి చూడాలని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి కావాలనే డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.. బండి సంజయ్‌ని పోలీస్ సెక్యూరిటీ ఇచ్చి మరి రేవంత్ ర్యాలీ చేయిస్తాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను మాత్రమే రేవంత్ ప్రభుత్వం అరెస్ట్ చేస్తుందని మండిపడ్డారు. బండి సంజయ్‌ను చర్చలకు పిలిస్తే ఏం జరుగుతుందని కేటీఆర్ అడిగారు. బండి సంజయ్ ఏం చదువుకున్నాడు? ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. పరీక్ష పత్రాలు లీక్ చేయమంటే చేస్తాడు... అభ్యర్థుల తరఫున ఆయనేం చర్చిస్తారని నిలదీశారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు భరోసా ఇస్తానని రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఒక్క పంట కూడా రైతు భరోసా ఇవ్వకుండా చేతులె త్తేశారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయం గురించి ముందే చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకే రైతు బంధు అని చెప్పారని అలాగే జరుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రైతు భరోసా ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా ఇవ్వనందుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రెచ్చగొట్టేటోల్ల ఉచ్చులో పడొద్దు

## నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు

## వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు

## ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు

## గ్రూప్-1 పరీక్షలు యథాతథంగా సాగుతాయి

## మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం

## సీఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం. 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం.

# పదేండ్లు చేయలే... చేస్తుంటే అడ్డంకి

## మూసీకి అడ్డుపడితే.. ఉద్యమమే

## పోరు గడ్డ... నల్గొండ

## అడ్డుపడితే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫాంహౌజుల ముట్టడి

## మూసీ శుద్ధీకరణకు పూనుకున్న సీఎంకు ధన్యవాదాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిమంది ప్రజల జీవితాలతో ముడిపడ్డ మూసీ శుద్ధీకరణను అడ్డుకుంటే ఆనాటి రజాకార్లపై తిరుగుబాటు, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమం మళ్లీ పునరావృతం అవుతుందనిరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మూసీ కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నల్గొండ జిల్లా ప్రజలను వివరిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అన్యాయం జరిగిందనే తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకుంటే.. గడిచిన పదేండ్లలో నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. నల్గొండ ప్రజల్ని నాయకులు రెచ్చగొడుతున్నారని చెబుతున్న కేటీఆర్ మాటలు పూర్తిగా సత్యదూరమని చెప్పిన ఆయన.. నల్గొండ ప్రజలు రెచ్చగొడితే రెచ్చిపోయేంత అమాయకులు కాదని.. స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని ఆయన అన్నారు. నల్గొండ ప్రజలకు పోరాటాలు కొత్తకాదని.. ఇలాగే మూసీకి అడ్డంపడితే మీ ఇండ్ల ముందు శాంతియుతంగా లక్షలమంది నల్గొండ బిడ్డలతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మూసీకి అడ్డుపడే ప్రతీ రాజకీయ పార్టీని నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ లో ప్రజలు నామరూపాలు లేకుండా చేస్తారని ఆయన హెచ్చరించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు క్యాన్సర్, నరాల జబ్బులు, గుండె, కిడ్నీలు పాడైపోవడం, పిల్లల్లో పెరుగుదల లోపించడం, కంటి సమస్యలు, చర్మవ్యాధులతో నానా అవస్థలు పడుతున్నారని.. ఇంకా వాళ్లు అలాగే చచ్చిపోవాలని కేటీఆర్ కోరుకుంటున్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మోసాలకు ఇప్పటికే నల్గొండ నరకయాతన పడుతున్నదని.. ఇప్పుడు ఆయన కొడుకు మోపయ్యిండని ఆక్షేపించారు. ఎవ్వరు అడ్డువచ్చిన మూసీ విషయంలో వెనకడుగువేసే పరిస్థితే లేదని తేల్చిచెప్పారు. మూసీ డీపిఆర్ చేసిన మెయిన్ హార్ట్ టీ కంపెనీ 29 దేశాల్లో అద్భుతమైన కట్టడాలను కట్టిందని ఎక్కడో పాకిస్థాన్ లో కేసు అయ్యిందని.. మూసీపై అవినీతి బురదజల్లడం దారుణమని ఆయన మండిపడ్డారు. కేసిఆర్ మానసపుత్రిక కాళేశ్వరం డీపీఆర్ ను తయారు చేసిన వ్యాప్కోస్ ను ఒరిస్సా గవర్నమెంట్ బ్లాక్ లిస్ట్ లో పెట్టింది. గుజరాత్ లో నిషేధించిందని చెప్పిన మంత్రి.. కేటీఆర్ బంధువుల సంస్థ గ్లోబరిన పదుల సంఖ్యలో విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న విషయాన్ని కేటీఆర్ ప్రజలకు ఎందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వేసి చెప్పలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం డీపీఆర్ కు 2015 లోనే 33 కోట్లు చెల్లించారని.. ఇప్పుడు 140 కోట్లు చెల్లిస్తుంటే గగ్గోలు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడటం వచ్చని అబద్ధాలు చెప్పి ప్రజల్ని నమ్మించాలనుకుంటే తెలంగాణ ప్రజలు అమాయకులు కాదని.. కేసిఆర్ కుటుంబ మోసాల్ని ప్రజలు పసిగట్టిన్రు కనుకనే 16 కు 16 స్థానాల్లో గుణపాఠం చెప్పారని ఎద్దేవా చేశారు. అసలు మూసీ డీపిఆర్ పూర్తికాకముందే ఎందుకు లక్షల కోట్లని ఎగిరెగిరి పడుతున్నరని ప్రశ్నించిన ఆయన.. కేటీఆర్, హరీష్ రావు అమెరికాకు పోయి ప్రభాకర్ రావును ఇండియాకు రాకుండా ఎందుకు అడ్డుపడుతున్నారో ముందు చెప్పాలని సవాల్ చేశారు. మిషన్ భగీరథలో 5 వేల కోట్ల రూపాయలను దోచుకున్న కేసిఆర్ కుటుంబం అవినీతి వల్ల ఇప్పటికి అనేక గ్రామాల ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లే తాగుతున్నారని ఆయన ఆరోపించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను మార్చుకున్న వాళ్లకు ప్రతీది ఏటీఎం లలాగే కనిపిస్తున్నాయని చురకలు అంటించారు. ఆ దోపిడి యావ నుంచి బయటికి రాలేకనే అన్నిట్లో అవినీతి జరిగిందని గగ్గోలు పెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 2 వేల కోట్లు పెట్టి 9 కిలోమీటర్ల ఎస్ఎల్ బీసీ సొరంగం పని పూర్తి చేస్తే ఇవ్వాల నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు బంగారు మాగాణంగా మారేవని, ఫ్లోరైడ్ ఇబ్బందులు తప్పేవని.. కేవలం నాకు పేరొస్తుందనే ఎస్.ఎల్.బీ.సీ సొరంగాన్ని పదేండ్లు పక్కన పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.ఎల్.బీ.సీ సొరంగం పూర్తియితే శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నా నల్గొండకు నీటి కొరత ఉండేది కాదని ఆయన అన్నారు. అంతేకాదు, పులిచింతకు నీళ్లను సీమాంధ్రకు తరలిస్తుంటే అక్కడి మోటర్లను తగులబెట్టానని.. ఆ విషయం అందరికి తెలుసన్న మంత్రి.. ఎస్ఎల్ బీసీ సొరంగం మంజూరీ చేయకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని వై.యస్. రాజశేఖర్ రెడ్డికి తెల్చిచెప్పినట్టు గుర్తు చేసుకున్నారు. ఆనాడు పోరాడి ప్రాజెక్టును మంజూరీ చేయించి 80 శాతం పనులు పూర్తి చేస్తే.. కేవలం 11 కిలోమీటర్ల పనుల పూర్తి చేసేందుకు పదేండ్లు సరిపోకపోవడం అంటే.. నల్గొండపై వారికున్న సవతితల్లి ప్రేమకు నిదర్శనమని ఆరోపించారు. బ్రహ్మణవెల్లంల, శివన్నగూడెం, పూర్తిచేస్తే మరింతగా రైతులకు ఉపయోగం అవుతుందన్న మంత్రి నల్గొండలో బోర్ వేస్తే నీరు పసుపు రంగులో వస్తున్న విషయం ప్రపంచమంతా తెలుసుని చెప్పారు. ఆగష్టులో కేంద్ర పర్యావరణ సంస్థ మూసీలో ప్రమాదకరస్థాయిలో హెవీ మెటల్స్ ఉన్నాయని చెప్పిన సంగతి కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మేం మంత్రులం అందరం కలిసి ముఖ్యమంత్రితో చర్చించి మూసీకి పరిష్కారం చూపెట్టాలని కోరామని తెలిపిన మంత్రి.. కోటిమంది తెలంగాణ బిడ్డల బతుకులు బాగు చేసేందుకే మూసీ శుద్ధీకరణను తీసుకున్నామని ఆయన వివరించారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మూసీలో ఫ్లోరిన్ తో పాటు, ఇతర హెవీ మెటల్స్ పెరిగాయని కేంద్రప్రభుత్వ సంస్థలు తేల్చిన విషయం కేటీఆర్ కు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్టీపీల ద్వారా రెండుమూడు దశల్లో ట్రీట్మెంట్ చేసినప్పటికి వందశాతం హెవీమెటల్స్ ను తీసివేయలేమని ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు చెప్తుంటే ఎస్టీపీ ద్వారా నల్గొండకు స్వచ్ఛమైన నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నించామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు.కేటీఆర్ కు అధికారం పోయినా అహంకారం తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేదంటే దేశప్రధానికి జూమ్లా పీఎం %-% రాష్ట్ర ముఖ్యమంత్రిని హౌలా సీఎం అని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మీకు డబ్బుంటే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వధినేతలు కనిపించరా అంటూ ఆగ్రహవ్యక్తంచేశారు. ఆయన అధికారం పోవడంతో మానసికంగా ఇబ్బందులు పడ్డట్టు కనిపిస్తుందని.. డాక్టర్ కు చూపించుకోవాలని కేటీఆర్ కు సలహా ఇచ్చారు.

కేసిఆర్ కొడుకు కాకుంటే కేటీఆర్ ను ఎవరు గుర్తుకూడా పట్టరని.. అట్లాంటిది కష్టపడి పైకొచ్చిన మా ముఖ్యమంత్రిపై, మాపై అవాకులు చెవాకులు పేలుతున్నాడని నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రెజువేనేషన్ స్పెల్లింగ్ రాదని.. కండ్లు నెత్తికెక్కి మాట్లాడిన కేటీఆర్ మాటలు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేవిధంగా ఉన్నాయని మండిపడ్డారు. మేం జడ్పీ స్కూళ్లో చదివినప్పటికి మేం సంస్కారవంతంగా మాట్లాడతామని చెప్పిన మంత్రి.. అమెరికాకు పోయి చదువుకొని కోట్లమంది ప్రజల ప్రాణాలను బలితీసుకోవాలని చూడటం బాధాకరమని ఆయన అన్నారు. ఆయన ఏదో పెద్ద పెద్ద నిర్మాణాలు చేసినట్టు చెప్తారని..కానీ ఆయన చేసిన అద్భుతం మురికి కూపం దుర్గం చెరువుమీద తీగల బ్రిడ్జ్, టీహబ్ బిల్డింగ్ తప్పా కేటీఆర్ చేసింది ఏముందని ఆయన ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన ప్రపంచ మేధావి కేసిఆర్ ఫాంహౌజు నుంచి బయటికు వచ్చి మూసీ వల్ల మూడు జిల్లాల ప్రజలు పడుతున్న సమస్యలపై మాట్లాడాలని మంత్రి సూచించారు.నల్గొండలో పుట్టిన చిట్టి నాయుడు ఒకరు మొన్నటి ఎన్నికల్లో 3 వేల ఓట్లతో గెలిచినప్పటికి ఆయనకు నల్గొండ సమస్యలు పట్టవని అన్నారు.. బస్సు కిరాయిలు లేనోడికి ఇప్పుడు 80 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. ఉప్పల్ లో వాటర్ ప్లాంట్ పెట్టి నడిపిన వ్యక్తి.. కేసీఆర్ కు ఉన్నంత ఫామ్ హౌజ్ ఎట్లా వచ్చిందని ప్రశ్నించారు. అధికారం అడ్డం పెట్టుకొని పది వేల కోట్లు దోచుకున్న ఆ చిట్టినాయుడు.. ఎప్పుడు నల్గొండ బిడ్డల బాగుకోసం పనిచేయలేదని ఆరోపించారు.. మొన్నటి ఎన్నికల్లో మా అభ్యర్థి దామోదర్ రెడ్డికి మోకాలి ఆపరేషన్ కావడంతో చిట్టి నాయుడు బతికి బయటపడ్డడని లేదంటే యాభైవేల మెజార్టీతో ఇంటికి పంపేవాళ్లమని తేల్చిచెప్పారు. ఆయన వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, చీఫ్ విప్ బీర్ల అయిలయ్య తదితరులున్నారు.

# జీవో 29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జీవో 29 వెనుక రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర దాగి ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చింది. జీవో 29 వల్ల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందనేది వాస్తవం. గ్రూప్-1 రద్దు చేయాలని ఎవరూ అడగట్లేదు, వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నారు. భారాస ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. పరీక్ష పూర్తయిన తర్వాత కోర్టు రద్దు చేస్తుందనే భయం అభ్యర్థుల్లో ఉంది. సోనియాగాంధీ జన్మదినం రోజున ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటారో తెలియదు. గ్రూప్-1 అభ్యర్థులపై రోజూ లాఠీఛార్జి జరుగుతోంది. వారిది న్యాయమైన డిమాండ్. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి. సమస్యను పరిష్కరించేందుకు ఆలోచించాలి కానీ, ప్రభుత్వం మొండిపట్టుతో వ్యవహరించడం మంచికాదు. నిరుద్యోగుల ఆందోళనపై భారాస పెద్ద కుట్ర చేసింది. మా ర్యాలీలో చొరబడి విధ్వంసాలకు పాల్పడాలని చూస్తే నిరుద్యోగ యువత అడ్డుకున్నారు. మా పార్టీ కార్యకర్తలతో గొడవకు దిగారు' అని బండి సంజయ్ వివరించారు.

# కాలుష్య పరిశ్రమను వ్యతిరేకిస్తూ రోడ్డెక్కిన విద్యార్థులు

- మా భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయొద్దు
- రామన్నపేట లో వేలాది మంది విద్యార్థులతో భారీ విద్యార్థి ప్రదర్శన





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

అంబుజా కాలుష్య సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ రామన్నపేటలో విద్యార్థి సంఘాలు, పాఠశాలల యాజమాన్యాలు, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించి నిరసన తెలపడం జరిగింది. స్థానిక సుభాష్ సెంటర్లో మానవహారం నిర్వహించి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేసే అంబుజా సిమెంట్ పరిశ్రమ మాకొద్దు మా భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయొద్దు అంటూ విద్యార్థులు పిడికిలి బిగించి నినాదాలు చేశారు. పర్యావరణాన్ని ప్రజా ఆరోగ్యాన్ని విధ్వంసం చేసి దుమ్ము, దూళి ప్రమాదకర రసాయనాలతో వాయు కాలుష్యం చేసి ప్రాణాంతక వ్యాధులకు కారణమయ్యే కాలుష్య పరిశ్రమ నిర్మిస్తే విద్యార్థులుగా ఊరుకునేది లేదని తెలియజేశారు. 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను విద్యార్థులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య ,కో-కన్వీనర్ మహమ్మద్ రెహాన్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం ,సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ ,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ,మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, టిడిపి నాయకులు ఫజల్ బేగ్,బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు గూని రాజు,డిఎస్పి నాయకులు నకిరేకంటి నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ,టీఎంఎస్ఎఫ్ నాయకులు నకిరేకంటి గణేష్ ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటేపాక శివకుమార్ పాఠశాలల కరస్పాండెంట్లు,తిరుగుడు మల్లికార్జున్ మార్టిన్,గంగుల నరేందర్ రెడ్డి ప్రజా సంఘాల నాయకులు,ఎస్కె చాంద్ నీలా ఐలయ్య,పోచబోయిన మల్లేశం,శానకొండ వెంకటేశ్వర్లు ,మేకల జలంధర్, పుట్టల ఉదయ్ కుమార్, తుర్కపల్లి నరేష్ పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవ ప్రక్రియ

### మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ సందర్శించిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

మూసీ పునరుజ్జీవ ప్రక్రియలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నాగోల్ మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ (ఎస్టీపి) ను బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ మంత్రులు మహమూద్ ఆలీ సబితా ఇంద్రారెడ్డి ,తలసాని శ్రీనివాస్ యాదవ్ ,ఎమ్మెల్యేలు బండారి లక్ష్మా రెడ్డి ,వివేకానంద్ గౌడ్ మాధవరం కృష్ణారావు ,ముఠా గోపాల్ కాలేరు వెంకటేష్ ,ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మరియు బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల మాజీ కమిటీ ధర్మకర్తలు ,మహిళలు,కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఎంబాడి రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన నన్నపునేని నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ నిన్న ఆనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యంగా వుండండి అని మనోధైర్యాన్ని నింపిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.

## ఆశా కార్యకర్తల దిన చర్య రికార్డు ప్రారంబించిన వరంగల్ డీఎంహెచ్ఓ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆశా కార్యకర్తల దినచర్య రికార్డు ప్రారంబించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాలలో పట్టణాలలో అవసరం ఉన్న ప్రతి ప్రజలకు సేవలందించి వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా అవగాహన కల్పించి వైద్య ఆరోగ్య శాఖ నుండి అన్ని సేవలు అంధేటట్లు చూడాలని తెలిపినారు ఆశా కార్యకర్తలు ప్రతిరోజు గ్రామాలు, పట్టణాలలో వార్డులలో వారు ప్రజలకు అందించే అర్హులైన దంపతుల రిజిస్టర్, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్, ప్రసవించిన తర్వాత సేవలందించే రిజిస్టర్ నవజాత శిశువుల రిజిస్టర్, పిల్లలకు వ్యాక్సినేషన్ రిజిస్టర్, బాలింతల శిశు మరణాల రిజిస్టర్ సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా కలరా టీ బి ,లెప్రసీ, మొదలగునవి నమోదు చేసే రిజిస్టర్ అసంక్రమిత వ్యాధులు క్యాన్సర్ ,గుండెపోటు పెరాలసిస్ ,మొదలగు వ్యాధుల సంబంధించిన రిజిస్టర్ ,మొదలగు రిజిస్టర్ లతో పాటు గృహ సందర్శన వారి నెలవారి ప్రగతికి సంబంధించిన రిజిస్టర్ ఉంటాయి ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రామ్ అధికారి మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ మరియు సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్నా

### జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శనివారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 లో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను మరియు విజయపురి కాలనీ ఫేస్ 1 శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద నుంచి జరుగుతున్న సిసి రోడ్డు పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత పరిమాణాలతో నిర్మాణం చేపట్టాలని, రోడ్ల పైన నీళ్లు నిలవకుండా లెవెల్స్ సరిచూసుకోవాలని మరియు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు, యువకులకు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి పార్కులను అన్నీ రకాలుగా అభివృద్ధి పరుస్తున్నామని అందులో భాగంగా పార్కులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులను పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరేందర్ తేజ, బి.యన్ రెడ్డి నగర్ ఫేస్ 1 అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ కు చైర్మన్గా ఎన్నికైన వంగవీటి రామారావు కు ఘనంగా అభినందనలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వంగవీటి రామారావు అభినందనీయులని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్గా ఎన్నికైన వంగవీటి రామారావును ఘనంగా సన్మానించి మాట్లాడారు. గ్రంథాలయాల అభివృద్ధికి వంగవీటి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారన్నారు వంగవీటి రామారావుకు చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లకు ఎర్నేని కృతజ్ఞతలు తెలిపారు. కాగా రామారావును గజమాల శాలువ లతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఒంటి పులి వెంకటేష్ నెమ్మాది దేవమని చందు నాగేశ్వరరావు రావెళ్ల కృష్ణారావు వేమూరి విద్యాసాగర్ సైదిబాబు ఎండి ఫాతిమా ఖాజా మొయినుద్దీన్ పారా వెంకటేశ్వర్లు ఒంటి పులి శ్రీనివాస్ కందరబోయిన వేలాద్రి మైలారి శెట్టి భాస్కర్ సుంకర నాగయ్య లైటింగ్ ప్రసాద్ ముస్తఫా మేకపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 65 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

### దశలవారీగా ఆదిభట్ల ముంచిపాల్సిని అభివృద్ధి చేస్తా





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,13,14 వార్డు లలో మున్సిపాలిటీ 65 లక్షల రూపాయలతో నిధులతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని దశలవారీగా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో విడతల వారీగా నిధులను కేటాయించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, మర్రి అర్చన రామ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి పొట్టి ఐలయ్య, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ గౌడ్, బొంగ్లూర్ మాజీ సర్పంచ్ పల్లె గణేష్ గౌడ్,నాయకులు పయిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ,డిఈ కుమార్, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన గెంటియాలా వెంకటేష్ వయసు 39 సంవత్సరాలు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందగా, సాహృదయంతో స్పందిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎల్లవేళలా కష్టసుఖాలు ఆదుకుంటామని భరోసా కల్పించారు వీరి వెంట పాల్గొన్నవారు రాపోలు బలరాం, జెల్లా దత్తాద్రి, రచ్చ ఆనంద్ ,కోడి పాండు నాద్, జెల్లా శ్రీనివాస్ ,వనం సిద్దేశ్వర్, నేరటి రమేష్ ,రాపోలు రాజు, కునూరు నవీన్ ,కునూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# పత్తి కొనుగోలు సజావుగా జరగాలి....!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నెల్లుట్ల లోని శ్రీ రామలింగ జిన్నింగ్ మిల్లును సందర్శించి అక్కడ జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రకీయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలన్నారు.పత్తి కొనుగోలు కి సంబందించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి సీసీఐ , మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ప్రతీ పత్తి మిల్లులలో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.రైతులు తమ ఆధార్ నెంబర్ను ఎన్రోల్ చేసుకొని పత్తి విక్రయాలు చేసుకోవలన్నారు.రూ.7,521గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించిందని... బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్తో లింక్ చేసుకోవాలని... దళారులని నమ్మి మోసపోవద్దని...సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు.పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్



తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.రైతులకు పత్తి తేమ, నిబంధన ల పైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.



## పారిశుధ్ధ్య కార్మికులకు వాలా హరీశ్ రావు చే నిత్యవసర సరుకుల పంపిణీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మానవసేవే మాధవసేవ అన్న నినాదం స్ఫూర్తి మేరకు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన హాఫీజ్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు ఈ సందర్భంగా శనివారం మదీనాగూడ రామకృష్ణ నగర్ సర్కిల్ నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వాలా హరీష్ రావు జిహెచ్ఎంసి పారిశుధ్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువుల కిట్టును పంపిణీ కార్యక్రమం చేపట్టి తన దాతృత్వాన్ని చాటుకున్నారు



## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..నెల్లికంటి రాఘవేందర్ యాదవ్

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**



రైతు పంటతో సాహసం నిరంతరం శ్రమించి సాగు చేసిన పంట చేతికి అందే సమయంలో సకాలంలో వర్షం పడకపోవడం వల్ల పంట చేను వడలిపోయి పంట దిగుబడి రాకపోయి, అనేక వైరస్ ల బారిన బడిన చేదాకా వచ్చిన పంట చేజారిపోయినా రైతులు మరలా పంటతోసాహసం. రైతంగానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిన విధంగా రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అధిక సాగు చేసిన రైతంగానికి పత్తి పంట మొదటి తీత మొదలయింది. పత్తి పంట చేతికి అందిన తర్వాత పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన దళారులకు అమ్ముకోవలసినపరిస్థితి ఏర్పడుతుంది. చేతికి అందిన పంట మార్కెట్లో అమ్మే సమయంలో గిట్టుబాటు ధర లేకపోయినా పండించిన పంటను భద్రపరచుకునే అవకాశం లేక, తప్పనిసరి పరిస్థితుల్లో సాగు చేసే సమయంలో అనేక పెట్టుబడులు పెట్టి రైతు సాగు చేస్తున్నాడు. పంట నిల్వ చేసుకునే సామర్థ్యం లేక పండించిన పంటను గిట్టుబాటు ధర లేకపోయినా పంటను రైతు అమ్మేస్తాడు. రైతంగం అభివృద్ధి చెందాలంటే రైతు ఒక ఎకరంలో సాగు చేసిన పంటను మొత్తాన్ని కొనుగోలు చేయాలి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# పట్టణ సంపన్నులకు పర్యావరణ సందేశం



మన దేశంలో ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. దేశవ్యాప్తంగా 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. అధికారిక లెక్కల ప్రకారం వడగాడ్పులకు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ లెక్కల్లోకి రాని మరణాలు చాలా ఎక్కువే. దేశ రాజధాని ఢిల్లీ నగరం మునుపెన్నడూ లేనంతగా 50 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలు చవిచూసింది. రుతుపవనాల రాకతో దేశ ప్రజానీకం అనుభవించిన భారీ వేసవి ఉష్ణోగ్రతలు గత జ్ఞాపకాల్లోకి జారిపోయిందంటే మనం ఒక తీవ్రమైన ప్రమాదకర హెచ్చరికను నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా భావించాలి.గత దశాబ్ద కాలంగా దేశంలోని పట్టణ ప్రాంతాలన్నీ తీవ్రమైన వడగాడ్పులను చవిచూస్తున్నాయి. దీనినే మనం పట్టణ ద్వీపకల్ప ఉష్ణోగ్రత ప్రభావంగా పిలుచుకుంటాం. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ, నగర ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు సాపేక్షంగా ఎక్కువగా ఉంటాయి. దీనికి కారణం మానవ కార్యకలాపాల మూలంగా కర్బన ఉద్గారాలు పెరుగుతూ ఉండడమే. పట్టణ, నగర ప్రాంతాల్లోని నిర్మాణాల్లో కాంక్రీటు, గ్లాసు, తారు రేకుల వాడకం ఎక్కువగా వుండడం మూలాన ఇవి వేడిమిని ఎక్కువగా పట్టి ఉంచుతాయి. కార్పొరేట్ కంపెనీల సముదాయం ఎక్కువగా ఉన్న గురుగావ్ వంటి ప్రాంతాల్లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. ఆధునికంగా, ఆకర్షణీయంగా కనబడడానికి కార్పొరేట్ ఆఫీసుల నిర్మాణాలన్నీ ఎక్కువగా గ్లాస్‌ను ఉపయోగించడం మూలంగా ఇవి ఎక్కువ వేడిమిని స్వీకరించడమే కాకుండా, పరిసర ప్రాంతాలకూ ఆ వేడిమిని ప్రసారం చేస్తాయి. ఈ వేడిమిని అదుపు చేసే హరిత ప్రదేశాలు లేకపోవడం వల్ల పరిస్థితులు మరింతగా దిగజారతాయి.

### పేదలు, సామాన్యులపై భారం

ఈ సమస్యలను తక్షణం పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టాలి. పట్టణ, నగర ప్రాంతాలలో తగిన ప్లానింగ్ లేకపోవడంతో వేసవి కాలపు పర్యవసానాలకు పేదజనం బలికావాల్సి వస్తుంది. ఆన్‌లైన్ ఆర్డర్లు అందించే పనిలో ఉండే డెలివరీ కుర్రాళ్లు క్షణం విశ్రాంతి లేకుండా ఊరంతా తిరుగుతూ ఉంటారు. ఆటోడ్రైవర్లు జీవనోపాధి కోసం ఎండనబడి ఆటో నడుపుతూనే ఉంటారు. ఇక నిర్మాణ రంగ కార్మికులు పగలంతా ఎర్రటి ఎండలో పనిచేస్తుంటారు. వాళ్లకి నిలువ నీడ ఉండదు. డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు తగిన సౌకర్యాలు ఉండవు. ఇంటి పనివాళ్లు కాలినడకన ఎండనబడి పనికి వెళ్లి వస్తుంటారు. చిరు వ్యాపారులు సైకిళ్లు, తోపుడు బళ్ల మీద వీధివీధి తిరుగుతూ ఉంటారు. ఎండ వేడిమికి జనం బయట తిరగడం తగ్గిస్తారు కాబట్టివీళ్లు రోజు గడవడం కోసం ఇల్లిల్లూ తిరిగి సరుకు అమ్ముతుంటారు. వీళ్లంతా తీవ్ర వేసవి తాపానికి గురవుతుంటారు. దీనికి తోడు వాయు కాలుష్యం. నీడలో సేద తీరడానికి అవకాశాలు లేక అల్లాడి పోతుంటారు.పట్టణ, నగర ప్రణాళికా లోపాలను సరిదిద్దాలనే రాజకీయ సంకల్పం కరవయ్యింది. డబ్బు, పరపతి గల వాళ్లదే రాజ్యంగా మారింది. వీళ్లకు ఉండే సౌకర్యాల మూలంగా వేసవి తాపాలు దరి చేరవు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనలో కార్యాచరణ శక్తిని నీరుగారుస్తుంది. వాతావరణ ప్రభావాలను తట్టుకునేందుకు తగిన మార్పులు చేపట్టాలనే కఠిన వాస్తవాలను విస్మరింపచేస్తుంది. తిండి సహా అన్ని నిత్యావసరాలను నేరుగా మన ఇంటి గుమ్మం దగ్గరకు చేర్చే 'యాప్'లు వచ్చేశాక ఎంత ఎండ ఉంటే ఏంటన్న బేఖాతరుతనం అలవాటయిపోయింది. ప్రయాణాలకు, ఇంట్లో చిన్న చిన్న మరమ్మతులకు కూడా 'యాప్'లు వచ్చేశాయి. నిరుద్యోగం ప్రబలంగా ఉన్న మన దేశంలో ఈ 'యాప్'ల వ్యవస్థ అనాలోచిత పర్యావసనాల గురించి పౌర సమాజంలో చర్చే లేకుండా పోయింది. వాస్తవానికి ఈ 'గిగ్' వ్యవస్థ సామాజిక పర్యవసనాలను లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఈనాడు ఎంతైనా ఉన్నది.నూతన సాంకేతిక పరిజ్ఞానం 'విలాసం' అన్న పదం అర్థాన్నే మార్చేసింది. 'సౌకర్యం' అనే ఉచ్చులో పడి బాహ్య ప్రపంచంతో మానవ సంబంధాలు పలుచబడిపోతున్నాయి. మనుషులను అంతకంతకూ ఇంటికే పరిమితం చేసి పర్యావరణం, పరిసరాలకు దూరం చేస్తుంది. 'గిగ్' కార్మికుల పట్ల సహజంగా ఉండాల్సిన సహానుభూతి కూడా లోపిస్తున్నది. అపార్ట్‌మెంట్లలో అయితే ప్రధాన ద్వారం దగ్గర కాపలా ఉండే గార్డులే డెలివరీలు అందుకుంటున్నారు. మనుషులతో నేరుగా కలిసే ధోరణి అడుగంటిపోతున్నది. సౌకర్యం పేరిట మనం అదనంగా నాలుగు రూపాయలు చెల్లించడానికి సిద్ధపడుతున్నాం కానీ 'మనం ఏం కోల్పోతున్నాం?' అనే గ్రహింపు లేకుండా పోతున్నది. అన్నిటికీ మించి పర్యావరణ మార్పుల ప్రభావం పట్టణ, నగర ఉన్నత తరగతుల ప్రజానీకాన్ని తాకనైనా తాకదు కాబట్టి వారు ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.ఇదే ఉన్నత తరగతి ప్రజానీకానికి మౌలిక సౌకర్యాలలోగానీ, ప్రజాప్రయోగ సేవలలో కానీ ఏమాత్రం లోటు జరిగినా అది మీడియాలో పెద్ద వార్త అవుతుంది. ఉదాహరణకు ఇటీవల ఢిల్లీలో కురిసిన ఆకస్మిక భారీ వర్షాల మూలంగా ధనవంతుల కాలనీలలో, పార్లమెంటు సభ్యులు నివాస ప్రాంతాలలో బేస్‌మెంట్ వరకు వర్షపు నీరు చేరేసరికి అధికార యంత్రాంగం హుటాహుటిన పనిలోకి దిగింది. మామూలు జనం పడ్డ ఇక్కట్లు సోయే లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజా రవాణా వ్యవస్థల పట్ల కూడా మీడియా ఇదే ధోరణి అనుసరిస్తుంది. మనం మెల్లిగా ఒక విష వలయంలోకి జారిపోతున్నాం.

## పోలీస్ కస్టడీకి మాజీ ఎంపి నందిగం సురేశ్

**మంగళగిరి, అక్షిత ప్రతినిధి**

వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసు కస్టడీకి తరలించారు. వెలగపూడిలో మరియమ్మ అనే మహిళ హత్య కేసులో నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా గుంటూరు జైలులో ఉన్న సురేష్‌ను కస్టడీకి ఇవ్వాలని తుళ్లూరు పోలీసులు పిటిషన్ వేయగా.. మంగళగిరి కోర్టు అనుమతించింది. దీంతో తుళ్లూరు పోలీసులు నందిగం సురేష్‌ను గుంటూరు జిల్లా జైలు నుంచి తుళ్లూరుకు తరలించారు. తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రెండు రోజులపాటు నందిగం సురేష్‌ను పోలీసులు విచారించనున్నారు. అనంతరం సోమవారం మధ్యాహ్నంలోపు గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తారు.

## అది చిరుత కాదు..అడవి పిల్లి

### మియాపూర్ చిరుత సంచారంపై వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

:మియాపూర్‌లో చిరుత పులి సంచారం అంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని తేలింది. స్థానిక మెట్రో స్టేషన్ వద్ద చిరుత సంచరిస్తోందని శుక్రవారం నుంచి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో శనివారం ఉదయం అటవీశాఖ అధికారులు మెట్రో స్టేషన్ సమీపంలోని నడిగడ్డ తండా వద్దకు చేరుకుని ఆ ప్రాంతమంతా పరిశీలించారు. పాదముద్రలు గుర్తించి... ఆ ప్రాంతంలో సంచరించింది అడవి పిల్లి అని నిర్ధరించారు. ఈ ప్రాంతంలో చిరుత ఆనవాళ్లు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని సూచించారు.

## అంబర్‌పేటలో వృద్ధ దంపతుల దారుణ హత్య

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

అంబర్‌పేట సాయిబాబా నగర్ కాలనీలో వృద్ధ దంపతులు దారుణహత్యకు గురైన ఘటన కలకలం రేపింది. మూడంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటున్న వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. తలపై బాది, గొంతు కోసి కిరాతకంగా హతమార్చినట్టు పోలీసులు గుర్తించారు. దొంగతనానికి వచ్చిన దుండగులే దంపతులను హత్య చేసి ఉంటారని, మూడు రోజుల క్రితం ఘటన జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు.

# గ్రూప్-1 నిర్వహించలేని అసమర్థులు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

### వారిని నమ్మితే మోసం తప్పదని హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

గత పదేళ్లుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ -1 పరీక్ష నిర్వహించ లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నియమాకాలను భర్తీ చేస్తుందని వివరించారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయన్నారు. జీవో 29పై అనవసర అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ....బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి వివాదాలు సృష్టిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో29 వల్ల 3,800 మందికి ఎక్కువగా మెయిన్స్ రాసే అవకాశం దక్కిందని చెప్పారు. రిజర్వేషన్లలో అన్యాయం ఉంటే కోర్టులు ఊరుకుంటాయా? సింగల్ బెంచ్, డివిజన్ బెంచ్ ఓకే చేశాయి కదా అని తెలిపారు. కొంతమంది రాజకీయ నేతలు 33,383 మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న పనిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కోర్టు దిక్కరణకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. గ్రూప్ -1 మెయిన్స్ కు 1:100 కావాలని అడుగుతున్న వారే ఈ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డీఎస్సీ పరీక్షను కూడా ఇలాగే అడ్డుకోవాలని చూశారని..11 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగుతాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకునేది లేదు

### ప్రభుత్వానికి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ హెచ్చరిక

**విజయవాడ, అక్షిత ప్రతినిధి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా కార్యాచరణ ఉందని? విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరించారు. శనివారం విజయవాడ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, ట్రూఅప్ భారాలు వేయబోమని, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడారని తెలిపారు. అధికారం చేపట్టిన తరువాత రూ.8114 కోట్ల విద్యుత్ భారాలు మోపేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక్కో యూనిట్ విద్యుత్‌కు రూ.1.03పైసలు ట్రూఅప్ ఛార్జీ ఉందని, మళ్లీ రూ.1.27 పైసలు భారం వేస్తున్నారని తెలిపారు. దీంతో గృహ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు, వ్యవసాయదారులపై తీవ్ర విద్యుత్ ఛార్జీల భారం పడుతుందని అన్నారు. వ్యవసాయ స్మార్ట్‌మీటర్లకు రూ.7000 కోట్ల భారం వేస్తున్నారని అన్నారు. హిందూజా కంపెనీకి రూ.1234 కోట్లను ఎపిఇఆర్‌సి అనుమతులు లేకుండానే ఇచ్చేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారని, ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు. ఇళ్లస్థలాలకు సంబంధించి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చు పెంచుతామని వాగ్దానం చేశారని, దీన్ని కేవలం హామీగా కాకుండా కచ్చితంగా అమలు చేయాలని కోరారు. దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది లబ్దిదారులను సమీకరించి 18వ తేదీన రాష్ట్రంలో అన్ని సచివాలయాల వద్ద సామూహికంగా అర్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విశాఖ స్టీలుపై చంద్రబాబు మోడీని నిలదీయలేక పోతున్నారని విమర్శించారు. ఉచిత ఇసుక విధానం విఫలం కావడానికి ఎమ్మెల్యేలే కారణమని ఆరోపించారు. గతంలో కంటే ఎక్కువ ధరతో ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సిఐ, ఎస్ఐ పోస్టులకు కమిషన్ వసూలు చేస్తున్నారని, జనసేన ఎమ్మెల్యే ఒకరు సిఐ పోస్టుకు రూ.46 లక్షలు వసూలు చేశారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాలుగు నెలల్లో అవినీతి పెరిగిందని, ఇలాగే కొనసాగితే నియంత్రించడం చంద్రబాబు తరం కాదని కె.రామకృష్ణ అన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర బిజెపి నేతలు

### విష్ణువర్ధన్ రెడ్డి, పీవీఎన్ మాధవ్‌లకు మరత్వాడా బాధ్యతలు

**అమరావతి, అక్షిత ప్రతినిధి**

:దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలకు అధినాయకత్వం బాధ్యతలు అప్పగిస్తోంది. గతంలో కర్ణాటక, తెలంగాణ సహా పలు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీ బీజేపీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, సోము వీర్రాజు వంటి నేతలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ సారి మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఏపీ బీజేపీ నుంచి ఉపాధ్యక్షులుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, పీవీఎన్ మాధవ్‌లతో పాటు రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్న మధుకర్ ను మూడు ప్రాంతాలకు పరిశీలకులుగా నియమించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే నాందెడ్ ప్రాంతానికి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని పరిశీలకునిగా నియమించారు. హైకమాండ్ ఆదేశాలతో నాందెడ్ వెళ్లిన ఆయన ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో రైతులు ఓబీసీలు మెజారిటీ వర్గం మరాఠ ఓటర్లు సైతం బిజెపి కూటమిని బలపరుస్తున్నారని ఆయన నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేయడం, పంటలకు గిట్టుబాటు ధరలు, శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించటం ఓటర్లు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మరో ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాసిక్ ప్రాంతానికి పరిశీలనిగా వెళ్లారు. నాసిక్ లో కూడా తెలుగు వారు ఉంటారు. షిరిడికి వెళ్లే భక్తులు దగ్గరలో ఉన్న నాసిక్ కు కూడా వెళ్తూంటారు. జ్యోతిర్లింగ క్షేత్రం ప్రసిద్ధి చెందినది. టూరిజానికి ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో బీజేపీకి గట్టి పట్టు ఉంది. ఈ సారి ఎన్నికల్లో మరోసారి అక్కడ బీజేపీ జెండా ఎగురవేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ ప్రయత్నంలో పరిశీలనకునిగా మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వెళ్లారు. ఇక బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉన్న మధుకర్ ను మరత్వాడా ప్రాంతానికి పరిశీలకునిగా నియమించారు. పరిశీలకుని విధులు బృందాలకు దిశానిర్దేశర చేయడం వంటివి చేస్తూంటారు. అభ్యర్థుల విజయంలో పరిశీలకుల విధులు కీలకంగా ఉంటాయని భావిస్తారు.

## కళా ప్రదర్శన

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో మాదక ద్రవ్యాల నిషేధం గంజాయి నియంత్రణ మరియు మూఢనమ్మకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల శ్రవణ్ ఆధ్వర్యంలో సూర్యాపేటజిల్లాకళాబృందంచేకళా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు మరియు కళాబృందం సభ్యులుమేడి ఇంద్రజ,పల్లెల లక్ష్మణ్,గంట బిక్షపతి,కుందమల్ల నాగలక్ష్మి,పల్లెల రాములు,వంటేపాక ప్రియాంక,మేడి ప్రియదర్శిని, వేముల శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## పూడ్చిన మృతదేహానికి రి పోస్ట్ మార్టం

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

గురువారం రోజు షేక్ దస్థగిరి అనునతను అప్పుల భాధతో తన ఇంటిలో పెట్రోల్ పోసుకొని మరణించినాడు అని తదుపరి అతని అంత్యక్రియలు వారి ఆచారం ప్రకారం నిర్వహించినారు. కానీ శనివారం రోజు మృతుని బాబాయి కుమారుడు షేక్ సైదా మృతుని యొక్క మరణం పై అనుమానం ఉన్నది అని ధరఖాస్తు ఇవ్వగా యస్ ఐ చలిగంటి నరేష్ కేస్ నమోదు చేసి ఇట్టి



సమాచారాన్ని గౌరవ తహశీల్దార్, మరియు హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులకు తెలియపరిచి యస్ ఐ గారు వారితో కలసి గానుగుబండ లోని మృతుడుని పాతిపెట్టిన స్థలం వద్దకు వెళ్ళి గ్రామపంచాయతి సిబ్బంది సహాయంతో అతని శవాన్ని వెలికి తీసి మృతునిపై శవ పంచనామా నిర్వహించి డాక్టర్ లు సునిల్ మరియు లోహిత తో పోస్ట్ మార్టం నిర్వహించి తదుపరి శవాన్ని పూడ్చి పెట్టి కేస్ ధర్యాప్తు చేయడం జరుగుతుంది అని యస్ ఐ తెలిపినారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# సర్ఫరాజ్ సెంచరీపై పలువురు క్రికెటర్లు ప్రశంసలు

**అక్షిత ప్రతినిధి :**

భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య శనివారం జరిగిన తొలి టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అద్భుత సెంచరీ సాధించాడు. నాలుగో రోజు బెంగళూరు స్టేడియంలో 110 బంతుల్లో తొలి అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. క్లిష్ట పరిస్థితుల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన సర్ఫరాజ్.. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ఈ క్రమంలో సెంచరీతో రాణించిన సర్ఫరాజ్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. శతకం సాధించడంపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఆటగాడు డేవిడ్ వార్నర్ ప్రశంసల జల్లు కురిపించారు. అతడిని అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'సర్ఫరాజ్ ఖాన్.. జట్టుకి అవసరమైనప్పుడు ఇలాంటి ఒక ఇన్నింగ్స్ ఆడి నీ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించడం చాలా గొప్ప విషయం' అని సచిన్ పోస్ట్ చేశాడు. మరోవైపు.. డేవిడ్ వార్నర్ కూడా "బాగా ఆడావు సర్ఫరాజ్. నువ్వు చేసిన హార్డ్ వర్క్



కనిపిస్తోంది. సెంచరీ చేయడం చాలా గొప్ప విషయం' అని వార్నర్ ఇన్‌స్టాస్టోరీలో షేర్ చేశాడు. 2024 ఫిబ్రవరిలో సర్ఫరాజ్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో నాలుగో టెస్టులో సెంచరీ సాధించిన ఘనతను సాధించాడు. అంతకుముందు మూడు హాఫ్ సెంచరీలు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో సంచలనం సృష్టించిన సర్ఫరాజ్ ఖాన్‌కు.. అంతర్జాతీయ అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. అతను 51 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 69.09 అద్భుతమైన సగటుతో 4422 పరుగులు చేశాడు. అందులో 15 సెంచరీలు, 14 హాఫ్ సెంచరీలు సాధించాడు. అతన్ని భారత దేశవాళీ క్రికెట్‌లో 'డాన్ బ్రాడ్‌మన్' అని కూడా పిలుస్తారు.

# 200 పరుగుల టార్గెట్ నిర్దేశిస్తే విజయం సాధ్యం

## మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే అభిప్రాయం

**అక్షిత ప్రతినిధి :**

నాలుగో రోజు తొలి సెషన్ అత్యంత కీలకం కానుంది. అయితే, భారత్ లంచ్ బ్రేక్ నాటికే లీడ్‌లోకి వస్తుందని మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. ప్రత్యర్థికి కనీసం 150 నుంచి 200 పరుగులు నిర్దేశిస్తే విజయం సాధించడం పెద్ద కష్టమేం కాదని తెలిపాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చాలా కఠినంగా ఉంటుందని వ్యాఖ్యానించాడు. "నాలుగో రోజు తొలి సెషన్ ముగిసే నాటికి భారత్ ఇప్పుడున్న లోటును అధిగమిస్తుంది. స్వల్ప ఆధిక్యం సాధించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కానీ, మొదటి పది ఓవర్లు చాలా కీలకం. పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇంకా నలుగురు బ్యాటర్లు ఉన్న నేపథ్యంలో లీడ్‌ను 200 వరకు తీసుకెళ్లగలిగితే మ్యాచ్ గెలిచేందుకు అవకాశాలు ఉంటాయి. చివరి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. భారత జట్టులో ముగ్గురు నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు" అని కుంబ్లే వెల్లడించాడు. "టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను స్వల్ప తేడాతో భారత్ చిత్తు చేసింది. ఒక దశలో టీమ్‌ఇండియాకు ఓటమి ఖాయమని అంతా భావించారు. అలాంటి సమయంలో అద్భుతంగా పోరాడింది. ఇప్పుడు కివీస్‌తో తొలి టెస్టులోనూ మరోసారి అదే ఫలితాన్ని చూడబోతున్నాం. టీమ్‌ఇండియా కమ్‌బ్యాక్‌తో మ్యాచ్ రసవత్తరంగా మారుతుందని భావిస్తున్నా" అని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.



# గత ఆరేళ్లలో పంత్ టెస్టుల్లో ఏడోసారి 90-99 రన్స్ మధ్య ఔటయ్యాడు.

**అక్షిత ప్రతినిధి :**

నాలుగో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన పంత్.. సర్ఫరాజ్ ఖాన్ తో కలిసి నాలుగో వికెట్ కు అద్భుత భాగస్వామ్యం నెలకొల్పి భారత్ ను కష్టాల నుంచి గట్టెక్కించాడు. పంత్, సర్ఫరాజ్‌ల భాగస్వామ్యంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. శనివారం న్యూజిలాండ్ బౌలర్లను సర్ఫరాజ్, పంత్ ముప్పు తిప్పలు పెట్టారు. ఈ క్రమంలో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి 12వ అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో.. టెస్టుల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు పూర్తి చేసిన భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా పంత్ నిలిచాడు. అయితే.. అభిమానులందరు పంత్ సెంచరీ చేస్తాడని అనుకున్నప్పటికీ.. 99 పరుగుల వద్ద విలియం ఓ రూర్కే బౌలింగ్‌లో ఔట్ అయ్యి సెంచరీని కోల్పోయాడు. అత్యధిక సార్లు 90లో ఔటైన మూడో భారతీయ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. టెస్టుల్లో అత్యధిక సార్లు సెంచరీ కోల్పోయిన భారత్‌కు అవాంఛిత రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. అతను తన కెరీర్‌లో మొత్తం 10 సార్లు 90లో ఔటయ్యాడు. ఆ తర్వాత.. రాహుల్ ద్రవిడ్ తొమ్మిది సార్లు సెంచరీ చేయడంలో విఫలమయ్యాడు. పంత్ టెస్టుల్లో 99 పరుగుల వద్ద ఔట్ అయిన 10వ భారత బ్యాట్స్‌మెన్ గా నిలిచాడు. మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్ సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాళ్ల సరసన చేరాడు. టెస్టులో భారత్ తరపున గంగూలీ, ధోనీలు కూడా 99 పరుగులకే ఔట్ అయ్యారు. టెస్టుల్లో గంగూలీ రెండుసార్లు 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. కెరీర్‌లో ఇప్పటి వరకు 36 టెస్టు మ్యాచ్‌లు ఆడిన రిషబ్ పంత్.. 44.75 సగటుతో 2551 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని ఇన్నింగ్స్‌ల్లో 276 ఫోర్లు, 64 సిక్సర్లూ ఉండటం విశేషం.



# చైనాయే బడా దోస్త్..

## భారత్‌కు అత్యధిక దిగుమతులు ఆ దేశం నుంచే

## భారత్‌తో విదేశీ వాణిజ్యంలో టాప్

## ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో 56.29 బిలియన్ డాలర్ల దిగుమతులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌కు అత్యధికంగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తుల్లో చైనాయే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు బుధవారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013-14 నుంచి 2017-18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020-21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021-22 నుంచి 2023-24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది.



## స్వల్పంగా పెరిగిన ఎగుమతులు

గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్-జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# భగ్గుమన్న బంగారం.. సామాన్యుడికి అందనంత స్థాయికి ధరలు

## రూ. 80వేలకు చేరువైన తులం పుత్తడి

**న్యూఢిల్లీ,**

బంగారం భగభగమండుతున్నది. సామాన్యుడికి అందనంత స్థాయిలో దూసుకుపోతున్నది. దేశీయంగా పండుగ సీజన్‌కు తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో ధరలు పరుగెడుతున్నాయి. రోజుకొక రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న ధరలు శుక్రవారం మరో చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.80 వేలకు చేరువైంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం బంగారం ధర రూ.79,900 పలికింది.గురువారం ముగింపుతో పోలిస్తే తులం ధర రూ.550 ఎగబాకినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. వరుసగా మూడు రోజులుగా పెరుగుతూ వచ్చిన ధరలు ఆల్‌టైం హైకీ చేరుకున్నాయి. అటు ఫ్యూచర్ మార్కెట్లోనూ అదే జోరు కనబడి ంది. డిసెంబర్ నెల డెలివరీకి గాను పదిగ్రాముల ధర రూ.77,620 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్ ధర రికార్డు స్థాయి రూ.77,667 పలికింది. ఇటు హైద రాబాద్‌లో బంగారం మరింత బలపడింది. 24 క్యారెట్ల తులం బం గారం ధర రూ.870 అధికమై రూ.78,980కి చేరుకున్నది. ధరలు పెరగకముందు ఇది రూ.78,100గా ఉన్నది. 22 క్యారెట్ల పదిగ్రా ముల పుత్తడి ధర రూ.800 ఎగబాకి రూ. 72,400కి చేరుకున్నది. ఇతర నగరాల్లోనూ ధరలు గరిష్ఠ స్థాయిలో నమోదయ్యాయి.

### వెండిది అదే దారి

బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ. 1,000 అధికమైంది. దీంతో ధర రూ.93, 500 నుంచి రూ.94,500 పలికింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.2000 ఎగబాకి రూ.1,05,000 పలికింది. ఎంసీఎక్స్ మార్కె ట్లో డిసెంబర్ డెలివరీ రూ.1,231 లేదా 1.34 శాతం బలపడి రూ.92,975 పలికింది.

### పండుగ జోష్ వల్లనే..

దేశవ్యాప్తంగా పండుగ సీజన్ కావడంతో కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరుపుతున్నారు.

# రీగల్ ఎడిషన్‌గా బాలెనో.. ధర ఎంతంటే..!




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ..ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని నూతన ఫీచర్లతో రూపొందించిన బాలెనోను మార్కెట్‌కు పరిచయం చేసింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తున్న బాలెనోను లిమిటెడ్ ఎడిషన్‌గా అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.6.66 లక్షల నుంచి రూ.9.83 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ ప్రత్యేక ఎడిషన్‌లో నూతన గ్రిల్ అప్పర్ గార్నిష్, ఫాగ్ ల్యాంప్, నూతన సీట్ కవర్లు, తొమ్మిది ఇంచుల స్మార్ట్‌ప్లే ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం వంటి 40 అడ్వాన్స్‌డ్ స్మార్ట్ ఫీచర్స్‌తో తయారు చేసింది.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

### మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబందించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన డ్రైవింగ్ కారు

### స్థానికుల సాయంతో ఇద్దరూ క్షేమం

**జనగామ, అక్షిత ప్రతినిధి :**

:ఓ వ్యక్తి డ్రైవింగ్ నేర్చుకుంటుండగా కారు చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ నేర్చుకుంటున్న వ్యక్తి, నేర్పుతున్న వ్యక్తి ఇద్దరూ కారులోనే చిక్కుకుపోయారు. స్థానికులు గమనించి వారికి సాయం చేయడంతో ఇద్దరూ సురక్షితంగా ఈదుకుంటూ బయటికి వచ్చారు. జనగామ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జనగామలోని బతుకమ్మ కుంట పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఓ వ్యక్తి మరో వ్యక్తికి కారు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. ఈ క్రమంలో అయోమయానికి గురైన ట్రెయినీ డ్రైవర్ కారు బ్రేక్‌కు బదులుగా యాక్సిలేటర్ తొక్కాడు. దాంతో కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఇది గమనించిన స్థానికులు డోర్ లాక్ తీసి ఈదుకుంటూ రండి అని సూచించగా లాక్ రాలేదు. దాంతో విండోలోంచి దూకి ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. కారు ఇంకాస్త లోపలికి వెళ్లి ఉంటే ఇద్దరి ప్రాణాలు పోయేవి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నీటి నుంచి బయటపడని చెన్నై శివారు ప్రాంతాలు

**చెన్నై, అక్షిత ప్రతినిధి :**

నగరంలో, శివారు ప్రాంతాల్లో కుండపోత వర్షం ఆగి మూడు రోజులు దాటినా శివారు ప్రాంతాల్లోని వారంతా ఇంకా జలదిగ్బంధంలో ఉన్నారు. కార్పొరేషన్ అధికారుల సమాచారం మేరకు శివారు ప్రాంతాల్లో సుమారు 500 కుటుంబాలు వాననీటిలోనే కాపురం చేస్తున్నారు. నగర శివారు ప్రాంతాలైన చోళవరం, రెడ్‌హిల్స్, వేళచ్చేరి, ఆవడి, తాంబరం, ముడిచ్చూరు, ముగిలివాక్కం తదితర ప్రాంతాల్లో ఇళ్లచుట్టూ చేరిన ననీటిలోనే అవస్థలు పడుతున్నారు. రెడ్‌హిల్స్ సమీపం కుమరన్ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్నవారిని అగ్నిమాపక సిబ్బంది రబ్బరు పడవల్లో తరలిస్తున్నారు. ఇదే విధంగా శ్రీరామ్‌నగర్, మీనాక్షి నగర్, సన్‌సిటీ మహామేరు నగర్, పాడియనల్లూరు, సెంథిల్‌వేలన్ నగర్ మధురవాయల్, వానగరం, అంబత్తూరు పారిశ్రామిక వాడ, తాంబరం సమీపం ముడిచ్చూరు ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా వాననీటిలోనే స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు కూడా నిలిపివేశారు. దీంతో నిత్యావసర సరకుల కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ కార్మికులు ఈ ప్రాంతాల్లో దోమలబెడద నివారించేం దుకు ఫాగింగ్ చేస్తున్నారు.

# జాతీయ మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ

### కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్

### ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్

### మూడేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్ ను కేంద్ర ప్రభుత్వం శనివారంనాడు నియమించింది. నేషనల్ కమిషన్ ఫర్ ఉమన్ యాక్ట్- 1990లోని సెక్షన్ 3 కింద ఈ నియామకం జరిపినట్టు ఒక నోటిఫికేషన్‌లో కేంద్రం తెలిపింది. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా మూడేళ్లు పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. రహాట్కార్‌తో పాటు ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్‌ను కూడా కేంద్రం నియమించింది. మజుందార్ నియామకం కూడా మూడేళ్ల పాటు కొనసాగుతుంది. ఎన్‌సీడబ్ల్యూ 9వ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తు?న్న విజయా రహాట్కర్ దీనికి ముందు మహారాష్ట్ర స్టేట్ కమిషన్ ఫర్ ఉమన్ చైర్‌పర్సన్‌గా 2016-2021 వరకూ సేవలందించారు. పోక్సో, యాంటీ ట్రిపుల్ తలాక్ చర్యలు, యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ యూనిట్ల వంటి అంశాలపై చట్టపరమైన సంస్కరణలపై కీలకంగా దృష్టి సారించారు. డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను ప్రమోట్ చేశారు. వీటికి తోడు నాయకత్వ ప్రతిభను కూడా ఆయన చాటుకున్నారు. నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలిగా, మహిళ విభాగం అధ్యక్షురాలిగా ఏడళ్లు పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్రటరీగా ఉన్నారు. 2007 నుంచి 2010 వరకూ ఛత్రపతి సంభాజీనగర్ మేయర్‌గా సేవలందించారు. హెల్త్‌కేర్, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్‌గా సిటీని అభివృద్ధి చేసేందుకు, టూరిజం పోత్సాహానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్ అడ్వయిజరీ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. మహిళా సాధికారతకు చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. నేషనల్ లా అవార్డు, సావిత్రభాయి ఫులే అవార్డులు ఆమెను వరించాయి. మహిళా లీగల్ అంశాలపై 'విధిలిఖిత్' అనే పుస్తకంతో సహా పలు పలు పుస్తకాలను రచించారు. పుణె యూనివర్శిటీలో ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, హిస్టరీలో మాస్టర్ డిగ్రీ పొందారు.

# పివి సింధుకు మరో ఏడాది పాటు వెసలుబాటు

అమరావతి, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని పొడిగించింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఓడీని పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు 2016 ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. దీంతో అప్పటి తెలుగు ప్రభుత్వాలు పీవీ సింధును ఘనంగా సన్మానించడంతో పాటు నజరానా ప్రకటించాయి. గ్రూప్-1 హోదాతో ప్రభుత్వ ఉద్యోగం కూడా ఆఫర్ చేశాయి. అయితే ఏపీలో ప్రభుత్వ ఉద్యోగం చేసేందుకు పీవీ సింధు సుముఖత వ్యక్తం చేశారు. తొలుత విజయవాడ గొల్లపూడిలోని ఏపీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) కార్యాలయంలో పీవీ సింధు విధుల్లో చేరారు. డిప్యూటీ కలెక్టర్ విధులు, బాధ్యతలపై శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథిగృహంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం







### రాజధాని కలను సాకారం చేస్తున్నాం

### అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం

### సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన







ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానిక మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. దైవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం'అని వెల్లడించారు.'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.





# రోలెక్స్ పాత్ర ఆధారంగా మూవీ

## హీరో సూర్య ఆసక్తికర విషయం వెల్లడి



కమల్ హాసన్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' చిత్రంలో సూర్య పోషించిన 'రోలెక్స్'పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మాదకద్రవ్యాల గ్యాంగ్‌లీడర్‌గా సినిమా ÷-లక్లైమాక్స్‌లో ఆయన పండించిన విలనిజం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. రోలెక్స్ పాత్రను ఆధారంగా చేసుకొని ఒక పూర్తిస్థాయి సినిమాను తెరకెక్కిస్తానని లోకేశ్ ఇప్పటికే ప్రకటించారు. ఈనేపథ్యంలోనే 'కంగువా' ప్రమోషన్స్‌లో 'రోలెక్స్' మూవీ గురించి సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను నటించిన ఓ సినిమాతో దీనికి సంబంధం ఉంటుందన్నారు. '1986లో విడుదలైన 'విక్రమ్'తో 2022లో వచ్చిన 'విక్రమ్'కు ఏవిధంగా లింక్ ఉందో అదేవిధంగా 'రోలెక్స్'కూ నేను నటించిన ఒక సినిమాతో కనెక్షన్ ఉంటుంది' అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ సినిమా ఏమై ఉంటుందా? అని 'ఎక్స్' వేదికగా పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువా'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో సూర్య మూడు విభిన్న లుక్స్‌లో కనిపించనున్నారని సమాచారం. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ కీలకపాత్ర పోషించారు. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటివరకు తెరపైకి రాని ఓ కొత్త కాన్సెప్ట్‌లో దీనిని చిత్రీకరించినట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దాదాపు రూ.2000 కోట్లు వసూలుచేస్తుందని నిర్మాత ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ముంబయిలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు సూర్య. సినిమా విశేషాలు, కొత్త ప్రాజెక్ట్ వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగానే 'రోలెక్స్' గురించి మాట్లాడారు.లోకేశ్ కనగరాజ్ ప్రస్తుతం 'కూలీ' పనుల్లో బిజీగా ఉన్నారు. రజనీకాంత్ హీరోగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత తాను ఎల్‌సీయూ హీరోలందరితో కలిసి అదిరిపోయే మూవీ చేయాలనుకుంటున్నానని ఇటీవల చెప్పారు. 'విక్రమ్'ని అద్భుతంగా పూర్తి చేసేందుకు 'రోలెక్స్' సీన్స్ క్రియేట్ చేశా. ఆ పాత్రకు వచ్చిన క్రేజ్ దృష్టిలోఉంచుకొని 'రోలెక్స్'పై ఒక స్టాండలోన్ మూవీ చేయాలనుకుంటున్నా. 'కూలీ' పూర్తి చేసిన తర్వాత, ఒఅజలోని హీరోలందరితో పీక్ ఎల్‌సీయూ మూవీ చేయనున్నా' అని తెలిపారు.




# విజయ్ దేవరకొండ తాజా చిత్రం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల కేరళలో ఓ షెడ్యూల్ పూర్తయింది. దీనిని ఉద్దేశించి విజయ్ ఫ్యాన్స్ మీట్‌లో మాట్లాడారు. ప్రకృతి అందాల మధ్య షూట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కేరళలో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ చిత్రం తనకెంతో ప్రత్యేకమన్నారు. ఇది అందరి మనసులకు దగ్గరవుతుందని.. మంచి జ్ఞాపకాల్నిస్తుందన్నారు.'వీడీ 12' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇటీవల దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణ సంస్థ స్పందించింది. 'డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దు' అని విజ్ఞప్తి చేసింది.

# అర్థం చేసుకునే..ఓ మంచి భర్త కావలెను

## నటి శృతి హాసన్ తన పార్టనర్‌పై ఆసక్తికర పోస్ట్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటి శ్రుతిహాసన్ తన సినిమా అప్‌డేట్‌లతో పాటు వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంటారు. సోషల్ మీడియాతో పాటు వరుస ఇంటర్వ్యూల్లోనూ సందడి చేస్తుంటారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పారు. ఆదర్శవంత మైన భాగస్వామి తన పార్ట్‌నర్‌తో సరదాగా ఉండాలన్నారు. ఎప్పుడూ జోక్స్ వేసి నవ్వించాలన్నారు. సృజనాత్మకంగా ఉండాలని ఇతరుల్లో స్ఫూర్తినింపే ఆలోచనలు కలిగిఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇటీవల శ్రుతి తన బాయ్‌ఫ్రెండ్‌కు బ్రేకప్ చెప్పిన విషయం తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా' అని ఓ నెటిజన్ అడగ్గా.. దానికి శ్రుతి సమాధానమిచ్చారు. 'నాకు ఈతరహా ప్రశ్నలు నచ్చవు. కానీ, చెబుతున్నాను. ఇప్పుడు నేను సింగిలే. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నా. ప్రస్తుతానికి పనిలో మునిగిపోయాను. జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నా' అని తెలిపారు. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి హాసన్ ప్రేమలో ఉన్నట్లు నాలుగేళ్ల క్రితం ప్రకటించారు. ఇటీవల ఆయనతో బ్రేకప్ విషయాన్ని ధ్రువీకరిస్తూ పోస్ట్ పెట్టారు 'ఇదొక క్రేజీ ప్రయాణం. ఇందులో నాగురించి నేను ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఇతరుల గురించీ అర్థం చేసుకున్నా' అని పేర్కొన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం శ్రుతి 'డకాయిట్'లో నటిస్తున్నారు.



# హనుమంతుడిగా రిషబ్ షెట్టి?


## జై హనుమాన్ మూవీపై ఊహాగానాలు

దర్శకుడు ప్రశాంత్ వర్మ పేరు 'హనుమాన్' సినిమా విజయంతో ఒక్కసారిగా మారుమోగింది. అతను తదుపరి సినిమా కూడా 'హనుమాన్' సినిమాకి సీక్వెల్‌గా 'జై హనుమాన్' తీస్తున్నట్టు ప్రకటించారు. అందులో అగ్రనటులు నటిస్తున్నారని వార్తలు బాగా వ్యాప్తి చెందిన విషయం కూడా అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే బాలీవుడ్ అగ్రనటుల్లో ఒకరైన రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు టాక్ వినిపించింది. మరోవైపు చిరంజీవి, రామ్‌చరణ్, రానా దగ్గుబాటిలలో ఎవరైనా ఒకరు హనుమంతుడి క్యారెక్టర్ చేయనున్నట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే అవన్నీ కేవలం పుకార్లే అని తేలింది. తాజాగా హనుమంతుడి రోల్ కోసం ఒక పాన్ ఇండియన్ స్టార్‌ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఖరారు చేసినట్లు సమాచారం.



# గేమ్‌ఛేంజర్‌లో పాట కోసం 20కోట్లు ఖర్చు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్' దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్. 2025లో సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటీకే ఫిల్మ్ మేకర్స్ 'జరగండి జరగండి', 'రా మచ్చా మచ్చా' సాంగ్స్ రిలీజ్ చేసి అభిమానుల్లో హైప్ పెంచారు. నెక్ట్స్ ఓ మెలోడీ సాంగ్‌ని రిలీజ్ చేయబోతున్నారు. గ్రాండ్ విజువల్స్‌తో చిత్రీకరించిన ఈ పాటను నిర్మించటానికి నాలుగు చిన్న సినిమాలను నిర్మించే బడ్జెట్‌లో చేశారట. దీంతో అందరు నోటిపై వేలేసిన.. డైరెక్టర్ శంకర్‌కి ఇది మామూలు విషయం. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన 'జరగండి జరగండి' సాంగ్ యూట్యూబ్‌లో 45 మిలియన్ వ్యూస్ కొల్లగొట్టి హిట్‌గా నిలిచింది. ఇటీవల రిలీజ్ చేసిన 'రా మచ్చా మచ్చా' లిరికల్ సాంగ్ కూడా 35 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్ లో రచ్చ రేపింది. అయితే నవంబర్‌లో ఈ సినిమాకి సంబంధించిన నెక్ట్స్ సాంగ్ ఒక లిరికల్ మెలోడీని విడుదల చేస్తామని మూవీ మేకర్స్ ప్రకటించారు. అయితే గ్రాండ్ విజువల్స్‌తో షూట్ చేసిన ఈ పాటకి అక్షరాలా రూ. 20 కోట్లు ఖర్చుయిందట. దీంతో టాలీవుడ్ ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్న కోలీవుడ్ ఫ్యాన్స్ మాత్రం శంకర్ సినిమా అంటే ఇదంతా సర్వసాధారణం అంటున్నారు. మరి 20 కోట్లు ఏంటి.. దీంతో నాలుగు చిన్న సినిమాలు నిర్మించొచ్చు. సినిమా బ్లాక్ బస్టర్ అయితే చాలు అంటున్నారు మెగా అభిమానులు. 'రా మచ్చా మచ్చా..' సాంగ్ విషయానికి వస్తే.. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా రూపుదిద్దుకున్న ఈ సాంగ్‌ను భారతీయ సినీమా చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగం అయ్యారు.



# మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

### ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు

### చలో సెక్రెటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు

### బండి సంజయ్ అరెస్ట..బిజెపి అఫీస్‌కు తరలింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ÷నైల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ 1 పరీక్షలకు అడ్డంకులు తొలిపోయిన్లట్లైంది.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

### కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన లెఫ్టినెంట్ గవర్నర్

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో దిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా..మొదటి శాసనసభా సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నాయకుడు ఒమర్ అబ్దుల్లా(54) ప్రమాణం చేశారు. అయితే జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికరణం 370తో పాటు.. జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదాను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. అబ్దుల్లా కుటుంబం నుంచి సీఎంగా పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి ఒమర్ అబ్దుల్లా. తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా గతంలో సీఎంగా విధులు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన అనంతరం ఒమర్ అమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలనే డిమాండే తొలి క్యాబినెట్ తీర్మానమని పేర్కొన్నారు.

## దేశ భవిష్యత్‌ను నిర్ణయించే మహా ఎన్నికలు

### దేశరాజకీయాలను ఈ ఫలితాలు మరుస్తాయన్న అఖిలేశ్

### మహా వికాస్ అఘాడీ పొత్తులో ఎస్పీకి 12 సీట్లు

**ముంబయి, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష 'మహా వికాస్ అఘాడీ' సీట్ల పంపకంలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీకి 12 స్థానాలు ఇవ్వాలని కోరినట్లుగా సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీకి బలమున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మహారాష్ట్రలోని ధూలే నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఇర్షాద్ జహాగీర్దార్‌ను ప్రకటిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. ధూలే నగరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ భాజపాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. 'మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు. ఇవి చారిత్రకమైనవి. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉండదు. దీంతో దిల్లీలోని కేంద్ర ప్రభుత్వం కూడా కూలిపోతుంది. అన్ని విషయాలకు బుల్డోజర్‌లను పంపే ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు' అని అఖిలేష్ జోస్యం చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను, దాని మిత్రపక్షాలను ఓడించి.. తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని మహాయుతి ప్రభుత్వం ఇక్కడి పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తోందని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. రాష్ట్రంలో ఒకే దశలో నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు.

# త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది







### దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిది

### హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది

### రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

# మూసీ పేరుతో ప్రజాధనం లూటికి యత్నం

### మురికినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు

### ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి

### నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కెటిఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదవారి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷-లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ధాన్యం తూకాల్లో తేడాలు రానివ్వద్దు



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 20 అక్టోబర్ 2024 పేజీలు : 8

## మాదిగలు పారిశ్రామికవేత్తలుగా

# వృద్ధి చెందాలి

### ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్

వార్త 2లో






## బిసి, ఎస్సి, ఎస్టీలకై నిర్మించిన భవనాలను ఉపయోగంలోకి తెండి

వార్త 8లో



## తాళ్లకుంట చెరువును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

వార్త 8లో

## ఖమ్మం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌ను కలసిన ఎంపీజే బృందం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మధిర నుండి బదిలీ పై ఖమ్మం కార్పొరేషన్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా వచ్చిన షఫీ ఉల్లాను ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే కోశాధికారి ఎండి హకీమ్ సభ్యులు గౌస్ అబ్రములు పి దేవదాస్ నాయకులు పాల్గొన్నారు.



## బాధితులకు పరామర్శ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం శాంతినగర్‌లో శుక్రవారం సాయంత్రం పిడుగు పాటుకు గురై నష్టపోయిన బాధితులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో కలసి సందర్శించి పరామర్శించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. విచారణ జరిపి జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గిరిధర్, సిపిఎం నాయకులు పాపిరెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







## అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు ప్రయాణిస్తేనే అభివృద్ధి సాధ్యం

వార్త 8లో

# మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా వృద్ధి చెందాలి




## ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్



**సంగారెడ్డి అక్టోబర్ 19 అక్షిత బ్యూరో:**

ఆర్థికంగా ఎంతో వెనకబడి ఉన్న మాదిగలు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలని ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పారిశ్రామిక అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎంతో వెనకబడివున్న మాదిగలు ఎంఐసిసిఐ సంస్థను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దళిత గిరిజనులు పరిశ్రమలు స్థాపించుటకు జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయం తీసుకోవాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ రామచారి మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్స్ తీసుకొనుటకు తమను సంప్రదించాలి అని తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ ఎంఇ యూసుఫ్గూడ హైదరాబాద్ నుండి కోటేశ్వర రావు, వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఐసిసిఐ ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ, కోశాధికారి ఉట్కూరి సత్యేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు అవునూరి సుధాకర్, పొట్ట మాధవి ఆర్గనైజేషన్ సెక్రటరీ కక్కెరవాడ శ్రీనివాస్, ఎస్క్యూటివ్ మెంబెర్స్ భాస్కర్, గుమ్మడి సతీష్, అనిల్, ఒగ్గు నగేష్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు కాశపాగ ఇమ్మయ్య, జిల్లా ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ సభ్యులు రాయకోటి నరసింహ, వివిధ రంగాలకు చెందిన మాదిగ పారిశ్రామికవేత్తలు మైనంపల్లి కిషన్. పల్లె కిష్టయ్య, లక్ష్మన్నగారి వేణు, వినోద్ కుమార్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్




పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్వెల్లడించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్ , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవితో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.




# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

## -జిల్లా సహకార అధికారి - జి.గంగాధర్

## -సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి గంగాధర్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసీఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ప్యాడ్ క్లీనర్లు తేమ యంత్రాలు వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్ త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు.వర్షాల దృష్ట్యా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు మద్దతు ధర రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు.ఏఈఓ టోకెన్ నెంబర్ ధాన్యం రకం వివరాలు ధాన్యం పరిమాణం నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు.వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు.ఈ




కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసిఫ్ అన్వర్ టి. వెంకటేశ్వర్లు ఎఫ్ఐఐ టెక్నికల్ అసిస్టెంట్ రాంచందర్ పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు మానిటరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ సిఎన్జి బైకులు మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల







**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఒకే రోజు ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు మరియు మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల చేశారు.టూవీలర్ రంగంలో బజాజ్ వారు ప్రపంచంలోనే మొదటిసారిగా సిఎన్జి ద్వారా నడిచే ఫ్రీడమ్ బజాజ్ బైక్ తమ అధికృత డీలర్ వెంకటరమణ ఆటోమొబైల్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతున్నదని గవర్నమెంట్ సబ్సిడీ ఇవ్వడం వల్ల ఎలక్ట్రికల్ సిఎన్జి గ్యాస్ వాహనాలు ప్రజలు ఎక్కువగా వాడుతున్నారని ఫోర్ వీలర్ రంగంలోనే కాకుండా టు వీలర్ రంగంలో కూడా బజాజ్ వారు సిఎన్జిని తీసుకురావడం ఎంతో సంతోషదాయకమని అని అన్నారు. అలాగే మీ వాహనాలకు ఎప్పటికప్పుడు ఇన్సూరెన్స్ ఎలా కడుతున్నారో మన ఖమ్మం ప్రజలందరూ మున్సిపల్ టాక్స్ లు కూడా సకాలంలో కట్టి ఖమ్మం అభివృద్ధికి మీ సహకారాన్ని అందించాలని కోరారు.ఈ సందర్భంగా సందర్భంగా వివిసి గ్రూపుల సంస్థ అధిపతి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి గ్రూప్ ఒకేసారి మూడు రకాల వాహనాలు విడుదల చేయటం ఇదే మొదట సారి అన్నారు. మొదటిగా ప్రపంచంలోనే మొదటిసారిగా బజాజ్ వారు టు వీలర్ రంగంలో సిఎన్జి వెహికల్ తీసుకురావటం ఎంతో ఆనందదాయకం అన్నారు.ఈ సిఎన్జి వెహికల్ పెట్రోల్ మరియు సీఎన్జీలో పనిచేస్తుందన్నారు.రెండు కేజీల సిఎన్జి మరియు పెట్రోల్ తో సుమారు 300 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందని అన్నారు. ఈ సిఎన్జి బైక్ ప్రీమియం లుక్ తో బ్యాటరీ లైఫ్ ఇండికేషన్ తో బ్లూటూత్ కనెక్టివిటీ తో మిస్సేడ్ కాల్ నోటిఫికేషన్ తక్కువ ధరకే ఇన్ని ఫీచర్స్ అవుతుంది అన్న ఫీలింగ్ జరుగుతుంది అని అన్నారు ఈ సీఎన్జీ బైక్ ఎక్స్ షోరూం ధర 94,995 లభ్యమవుతుంది అన్నారు. కెటిఎమ్ బైక్ ప్రియులకు సరికొత్తగా డ్యూక్ 200 సిసి టూ టౌన్ బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు.అలాగే మహేంద్ర మహీంద్రా మొదటిసారిగా 05 డోర్లతో 6 ఎయిర్ బ్యాగులతో వచ్చినదని అన్నారు. ఈ మహేంద్ర కార్ బుకింగ్స్ ఓపెన్ చేయగానే ఒక గంటలో ఒక లక్ష 75000 కార్స్ బుక్ అయినవి. అంతే ఎంత డిమాండ్ గా ఉన్నదో అర్థం చేసుకోవాలని అన్నారు. మహేంద్ర కార్ పై కస్టమర్లకు ఉన్న ఒక నమ్మకమని నిరూపితమైనది. పవర్ఫుల్ సీతో ఆటోమేటిక్ మ్యాను ఆటోమేటిక్ మరియు మాన్యువల్ తో ఎక్స్ షోరూం ధర ఏమవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య టూ టౌన్ సీఐ బాలకృష్ణ మరియు వివిసి సంస్థల చైర్మన్ ద్రౌపతి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ పదవికి రామగళ్ళ రాజీనామా చేయాలి..సిపిఎం నాయకుల డిమాండ్



**చేర్యాల అక్టోబర్ 19:**

అధికార కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ జేఏసీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రామగల్ల డాక్టర్ పరమేశ్వర్ వెంటనే రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని, సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బండ కింది అరుణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎర్ర బోసు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల ప్రజలందరి చిరకాల కోరిక చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించాలని గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ప్రజలు ప్రజా సంఘాలను జేఏసీగా ఏర్పడి పోరాడిన చరిత్ర చేర్యాల ప్రాంత ప్రజలకు ఉన్నదని ఈ చరిత్రను కాల రాయడం కోసం, జేఏసీ చైర్మన్ పదవిని అడ్డు పెట్టుకున్న రామగళ్ళ డాక్టర్ పరమేశ్వర్ వెంటనే జేఏసీ చైర్మన్ పదవికి తన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల ప్రాంత ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజలను కలుపుకొని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా మరియు నియోజకవర్గ కేంద్రంగా అధికార పార్టీ ప్రకటించేంతవరకు పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశిట్టి ఆంజనేయులు, రాళ్ల బండి భాస్కర్, బియ్యా సిద్దులు, రాళ్ల బండి చందు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ నారాయణఅమిత్

# ఎల్ఆర్ఎస్ పరిశీలన పూర్తి చేయాలి..సబ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని ఇళ్ల స్థలాలు, లే అవుట్లను వారం రోజుల్లో ఎల్ఆర్ఎస్ పరిశీలన పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారుల దరఖాస్తులు వాటి సంబంధించిన పత్రాలు, స్థలం క్షుణ్ణంగా పరిశీలించి ఎల్ఆర్ఎస్ కు సిఫార్సు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, శారద, ఎంపీఓలు మాతంగి రమేష్, అలీ, ఏఈలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణు జన్మదిన వేడుకలు

## – కేక్ కట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులు నోముల విష్ణు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు మాజీ ఎంపిపి పూస బాలమని బాలనర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పూస బాలకిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృద్వీరాజ్, మేడి రవిచంద్ర, గాదె శోభ,కునూరు సాయి కుమార్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, ఎండి జమీరుద్దీన్, కడమంచి సంధ్యా స్వామి, ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ గార్దసు సురేష్, గోపాల్ రెడ్డి, బంధారపు వెంకటేష్, కాటేపల్లి యాదయ్య, మిర్యాల వెంకన్న, మండల జానీ, మేకల నరేష్, పబ్బు మంచెందర్, రుద్రాల విక్కీ, సాయి, కేస సాయి, సందీప్ మరియు కార్యకర్తలు తదితరులున్నారు.



# ప్రతీ రైతుకు పట్టాలు అందజేస్తాము

## - శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి





**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -%దీూ=% అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తాము అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు.రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజలు తమ సమస్యలకు,పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు,జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదు అని హెచ్చరించారు.అనంతరం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మరియు మండల పార్టీ ప్రసిడెంట్ బాలు నాయక్ తో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు,రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు.అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ఈ కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుంది అని అన్నారు.అడవిదేవులపల్లి మండలాలలో అత్యధికంగా రైతులు భూమి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అందరికీ న్యాయం చేయాలని భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న ప్రతీ రైతుకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అలాగే అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు %దీూ=% బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి, బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం




**పెన్ పహాడ్ అక్షిత న్యూస్**

మండల పరిధిలోని మాచారం ప్రాథమిక పాఠశాలలో పదోన్నతిపై వచ్చిన సావిత్రి, బదిలీపై వెళ్లిన జక్కుల శ్రీనివాస్ లకు శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అదేవిధంగా నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు స్వీకరించిన మిర్యాల హరికృష్ణకు స్వాగతం పలికి, మూడు నెలలు డిప్యూటేషన్ చేసిన రజియా సుల్తానాకు వీడ్కోలు సన్మానం ప్రధానోపాధ్యాయులు ఎల్క చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా హాజరైన గుడెపుకుంట తండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ పాల్గొని ప్రసంగించి, వారినందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు మరియు పెన్సిల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు పాల్గొన్నారు.

# ఈనెల 21న సహకార సంఘం గోదాం ప్రారంభం

## పిఎసిఎస్ చైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి

**వేములపల్లి,అక్షితన్యూస్:**

మండలంలోనిసల్కునూరుప్రాథమికవ్యవసాయసహకారసంఘంఆధ్వర్యంలోరైతులప్రయోజనాలనుదృష్టిలోఉంచుకొనిఎంఎస్ సి పథకంకిందనాబార్డు నిధులు24 లక్షల33వేల9వందల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న 300మెట్రిక్, టన్నుల సమర్థ్యం కలిగినగోదాంను ఈనేల2 1సోమవారం ఉదయం 10:30లకుమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రారంభిం చనున్నట్లుసల ్కనూరుప్రాథమి కవ్యవసాయ సహకారసంఘం చైర్మన్ గడ్డంస్ఫురదర్ రెడ్డితెలిపారు.శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం లోనాబార్డు, సహకార, మార్కెటింగ్, శాఖలఅధికారుల ుపాల్గొనటంజ రుగుతుందన్నారు. సల్కునూరు ప్రాథమికవ్యవయ సహకారసంఘంపాలకవర్గంసభ్యులు, సిబ్బంది, రైతులు, సల్కునూరు గ్రామం, వేములపల్లి, మండలానికి చెందినప్రజాప్రతిని ధులు,మాజీప్రజాప్రతినిధులు,ప్రజలు,సకాలంలోపాల్గొనిఈకార్యక్రమాన్నివిజయవంతంచేయాలనిఅయనకోరారు.

## పూడ్చిన మృతదేహానికి రి పోస్ట్ మార్టం

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.

గురువారం రోజు షేక్ దస్థగిరి అనునతను అప్పుల భాధతో తన ఇంటిలో పెట్రోల్ పోసుకొని మరణించినాడు అని తదుపరి అతని అంత్యక్రియలు వారి ఆచారం ప్రకారం నిర్వహించినారు. కానీ శనివారం రోజు మృతుని బాబాయి కుమారుడు షేక్ సైదా మృతుని యొక్క మరణం పై అనుమానం ఉన్నది అని ధరఖాస్తు ఇవ్వగా యస్ ఐ చలిగంటి నరేష్ కేస్ నమోదు చేసి ఇట్టి సమాచారాన్ని తహశీల్దార్, మరియు హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులకు తెలియపరిచి యస్ ఐ వారితో కలసి గానుగుబండ లోని మృతుడుని పాతిపెట్టిన స్థలం వద్దకు వెళ్ళి గ్రామపంచాయతి సిబ్బంది సహాయంతో అతని శవాన్ని వెలికి తీసి మృతునిపై శవ పంచనామా నిర్వహించి డాక్టర్ లు సునిల్ మరియు లోహిత తో పోస్ట్ మార్టం నిర్వహించి తదుపరి శవాన్ని పూడ్చి పెట్టి కేస్ ధర్యాప్తు చేయడం జరుగుతుంది అని యస్ ఐ తెలిపినారు.

# ఆర్ జి ఏ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్లపంపిణీ

**వేములపల్లి అక్షితన్యూస్ :**

సమాజంలోని పేదరిక నిర్మూలనతోపాటు ,పేదలను ఆదుకునేందుకుప్రతిఒక్కరు సేవా దృకృథంఅలవార్చుకొని సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని ఆర్ జి ఏ చారిటబుల్ ట్రస్ట్ మిర్యాలగూడ బ్రాంచ్రీ, రీజినల్ మేనేజర్ కేతావత్ మున్సింగ్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మొల్కపట్నం గ్రామం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలోని 31 మందివిద్యార్థులతో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని బుడగ జంగాల కాలనీకి చెందిన మరో 20 మంది పేదలకు కు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు.సందర్భంగా కేతావత్ మున్సి సింగ్ నాయక్ మాట్లాడుతూ మనతో తోపాటు సమాజంలోఉన్నటువంటి పేదలను ఆదుకోవడం లో ముందుండాలని కోరారు.ప్రతి ఒక్కరిలో మార్పు వచ్చినట్లయితే పేదలకు సహాయం అందడమే కాకుండా పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దైద సాల్మన్ రాజు, దైద రవీందర్ , ఆశ,సోములు, నాగు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



# ఆలోచనల్ని నిర్బంధించిన కాలపు హక్కుల నేత సాయిబాబాకు సిసిప నివాళి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పరిషత్ హాలులో ప్రొ.జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభ ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఏ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు స్పర్శ భాస్కర్ అధ్యక్షత వహించారు. సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల హక్కుల కోసం పోరాడిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబను 2014 లో అరెస్ట్ చేసి 2024 వరకు అత్యంత క్రూరంగా నాగపూర్ జైల్లో బంధించారు. పూర్తి అంగ వైకల్యంతో ఉన్న సాయిబాబా ను కనీసం తల్లి చనిపోయినప్పుడు కూడా పెరోల్ ఇవ్వకుండా నిర్బంధించటం ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిన తర్వాత ఏ ఆధారం లేదని బాంబే హైకోర్టు విడుదల చేయటం జరిగిందన్నారు.సాయిబాబా కు సిపిఎం పార్టీ తరపున నివాళు లర్పించారు. పోరాడిన విషయాన్ని వివరించారు.

# అంతర్జాతీయ వర్క్ షాప్ కుకమీషనర్ యూసుఫ్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22న న్యూ ఢిల్లీ డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సర్వే, రీ సర్వే ఫర్ అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ అనే అంశంపై అంతర్జాతీయ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది మున్సిపల్ కమిషనర్లలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కూడ హాజరు కానున్నారు. ఈ మేరకు ఆ శాఖ సంయుక్త కార్యదర్శి కునాల్ సత్యార్థి 8 మంది కమిషనర్లకు ఆహ్వాన లేఖలు పంపారు. వర్ధన్నపేట, కొడంగల్, జగిత్యాల, జడ్చర్ల, మణుగూరు, హుస్నాబాద్, మహబూబాద్ కమిషనర్లకు లేఖలు పంపించారు. గ్రామీణ ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ సమర్ధవంతంగా నిర్వహించిన నేపథ్యంలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కూడ సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రపంచ దేశాల్లో ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ నిర్వహించే తీరుపై చర్చించే 2 రోజుల వర్క్ షాప్ కు రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా వర్క్ షాప్ కు వెళ్లాల్సిందిగా రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ విపి గౌతం కమిషనర్లకు అనుమతినిస్తూ లేఖలు పంపించారు.

# జామ మస్జీద్ ఇమామ్ అజీజ్ కుటుంబానికి అండగా పువ్వాడ

## -లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఖమ్మం నగరం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జామ మసీద్ ఇమామ్ అజీజ్ కుటుంబానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ద్వేయం : ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ద్వేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారాని నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. శనివారం రోజు మండలంలోని మైలారం గ్రామ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఏల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# శాలిగౌరారంలో భారీ వర్షం

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



శాలిగౌరారం, అక్టోబర్ 19 అక్షిత న్యూస్ :

శాలిగౌరారం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురు గాలులు వీచి ఉరుముల, మెరుపులతో గంట పాటు భారీ వర్షం పడింది. వర్షం తో పల్లపు ప్రాంతాలు జల మయ్యాయి.చేతికొచ్చిన వరి చేలు పలు గ్రామాల్లో నేల కొరిగాయి. ఐకేపీ, శాలిగౌరారం వ్యవసాయం మార్కెట్ లో పోసిన ధాన్యం రాశులు తడిసి పోయాయి.ఈ అకాల వర్షం తో ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులను ఆందోళన ఆక్రందన చేసింది.

# మీకు మేమంతా అండగా ఉంటాం



అక్షిత న్యూస్ నెక్కొండ

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన సూత్రపు మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మ కు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ తరగతి మిత్రులు,55 వేల రూపాయలను, వారి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి, శ్రీ వేణి పేర్ల మీద ఎస్ బి ఐ( %ాదీ×%) నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను వారి కుటుంబానికి అందించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ.అన్నివేళలా మీకు మేమంతా అండగా ఉంటామని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చిన మహేష్ స్నేహితులు సలిం పాషా, రామారపు రాము, కనకం రాజేష్,బి శ్వేతా,ఎస్ డి తైసిన్, జి రాజు, షేక్ సపీర్,బి మహేష్,ఎల్ రమేష్,రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి హెచ్ నరేష్,బి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ్యులు తన్నిరు హరీశ్ రావు గో బ్యాక్..

నంగునూర్, అక్షిత ప్రతినిది:

నంగునూరు మండల్ నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ రైతు అవగాహన సదస్సు ను ఎర్పాటు చేశారు. యం ఎల్ ఏ హరీశ్ రావు వస్తున్నాడు అని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున్న వచ్చి నర్మేట బస్టాండ్ దగ్గర హరీష్ రావు గో బ్యాక్,అని నినాదాలు చేసి ప్రోటో కాల్ పాటించని హరీశ్ రావు రైతు అవగాహణ సదస్సు కు రావొద్దు అని రోడ్డు పైన నినాదాలు చేశారు.రెండు పార్టీల కార్య కర్తలు మధ్య మాటల యుద్ధం జరగటంతో పోలీసు వారు వచ్చి పార్టీనాయకులను కార్య కర్తలను శాంతి పరిచారు.



# లక్ష్మీపురంలో వెలసిన విష్ణుమూర్తి లక్ష్మీదేవి

## రాతిశీల పై రెండువైపులా దేవతామూర్తులు

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం లక్ష్మీపురం గ్రామాల పరిసరాల్లో ఉన్న గుట్టల ప్రాంతాల్లో రోజురోజుకు దేవతామూర్తులు వెలుస్తున్నారు. మొదటగా మార్చి 8 వ తారీకు నల్లగుట్టపై పుట్టలో శివలింగ రూపంలో మల్లికార్జున స్వామి వెలసినాడు. నాటి నుండి నేటి వరకు నల్లగుట్ట పై ఉన్న మల్లికార్జున స్వామి కి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో నల్లగుట్టపై పరిసరాలను శుభ్రం చేస్తుండగా మే 26వ తారీఖున మరలా ఒక రాతిశెలపై భ్రమరాంబికా దేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ గుట్టలపై ఇంకా దేవతామూర్తులు ఉన్నట్టుగా భక్తులు అధిక నమ్మకంతో ప్రత్యేక పూజలు నానాటికి పెరిగిపోయాయి. ఇదే నల్లగుట్టపై పార్వతీ దేవి అమ్మవారి రూపం ఉన్నట్లుగా సర్వారం గ్రామానికి చెందిన పిట్టల త్రివేణి చెప్పడంతో ఆ పరిసరాలను వెతకగా పార్వతి దేవి అమ్మవారి రూపం కనిపించింది. మరలా కోసగుట్టపై విష్ణుమూర్తి, లక్ష్మీదేవి అమ్మవారు వెలసినట్లుగా లక్ష్మీపురం గ్రామ నివాసి కుసుమ పరమేశ్వర్ రెడ్డి కి కలలో కనిపించడంతో గ్రామస్తులంతా కలిసి కోసగుట్ట పరిసరాల్లో ఉన్న పుట్టలో నీరు పోస్తు దానిని తవ్వగా ఒకే రాతిశిలపై ఒకవైపు శేష వాహనంపై విష్ణుమూర్తి పవళిస్తూ ఉన్నట్లుగా అతని పాదాల వద్ద లక్ష్మీదేవి కూర్చున్నట్లుగా మరొక వైపు కమలం పుష్పం పై ఆసీనురాలై



భక్తులకు దర్శనమిస్తున్నట్లుగా కనిపించడం జరిగింది. విష్ణుమూర్తి లక్ష్మీదేవి వెలసిన విషయం తెలిసి గరిడేపల్లి, నేరేడుచర్ల, హుజూర్నగర్ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దర్శనం కోసం పాల్గొంటున్నారు.

# సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తులు జువ్వాడి శ్రీదేవి,కూనూరు లక్ష్మణ్,జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే లు శనివారం ప్రారంభించారు.అంతకుముందు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.పోలీసుల గౌరవ స్వీకరించారు.అనంతరం కోర్టు గదులను పరిశీలించారు.భువనగిరి,చౌటుప్పల్,రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులను ఘనంగా శాలువాలు బొకేలతో సత్కరించారు.ప్రస్తుతం రామన్నపేటలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్,అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులు ఉన్నాయి.ఈ సబ్ కోర్టు పరిధిలోకి రామన్నపేట ,చౌటుప్పల్,పోచంపల్లి, మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండతో పాటు నారాయణపురం రెవెన్యూ మండలాలు రానున్నాయి.అనంతరం కొమ్మాయిగూడెం రోడ్డులో ప్రభుత్వం నూతన కోర్టు నిర్మానిత భవనానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జస్టిస్ సంపూర్ణ ఆనంద్,రామన్నపేట జడ్జ్ లు ప్రదీప్,చందన,డిసిపి రాజేష్ చంద్ర,చౌటుప్పల్ ఏసీపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి,తహశీల్దార్ లాల్ బహదూర్,ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్,రామన్నపేట సిఐ నిగిడాల వెంకటేశ్వర్లు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ మజీద్,సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, జినుకల ప్రభాకర్,కంపాటి యాదగిరి, బాసరాజు అశోక్ కుమార్,నరేందర్ రావు,గాలి లింగయ్య,సుక్క శ్రవణ్ కుమార్,సత్తయ్య,మామిడి వెంకట్ రెడ్డి,శోభన్ బాబు,అశోక్ కుమార్,పాల్వంచ జగతయ్య,బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య,కొండూరు బాలరాజు, ఎస్.బాలరాజు, ఏళ్ల శ్రీశైలం, దినేష్, స్వామి, రమేష్,అజీజ్,రెండు కోర్టుల సూపరిండెంట్లు నారగోని గంగాభవాని,బాలగోని శివరాజు,సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఓ మహిళ మృతి

**చేర్యాల అక్టోబర్ 19 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ శివారు మాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఘనపురం బాలస్వామి భార్య కమల (50) మృతి చెందారు. శుక్రవారం గుండెపోటుకు గురి కావడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం పలువురు నాయకులు, మృతదేహంపై పూలమాల వేసి ఆ కుటుంబాన్ని పరామర్శించినారు. పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, చేర్యాల పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాల నారాయణ, కాంగ్రెస్



పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్ గౌడ్, పల్లె కనకయ్య, నాయకులు భూమని బాలరాజు, శెట్టె కొమురయ్య, మరియు నర్సయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నక్కల..పిట్టల...సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టి బాబును పరామర్శించిన...! జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం, బచ్చన్న పేట మండలం విఎస్ నగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియ చిట్టి బాబు, భార్య కాలియ శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే



డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం అక్కడికి చేరుకొని శాంతమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం కాలియ చిట్టి బాబుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు...అనంతరం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న జడ్జికి ఘనంగా వీడ్కోలు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా పని చేస్తున్న జడ్జి శ్యాం సుందర్ కు ఇటీవల సీనియర్ సివిల్ జడ్జి గా పదోన్నతి లభించింది. ఆయన్ను భువనగిరి లో సీనియర్ సివిల్ జడ్జి గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన్ను శనివారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి మాట్లాడుతూ కోదాడలో మూడు సంవత్సరాల పాటు న్యాయమూర్తి గా పని చేసి అందరి అభిమానాన్ని చూరగొన్నారని ప్రశంసించారు. కక్షిదారులకు కౌన్సెలింగ్ చేస్తూ కేసు ల పరిష్కారంలో చొరవ చూపించారని అన్నారు. ఆయనకు పదోన్నతి లభించడం హర్షణీయం అని, భవిష్యత్తులో ఆయన మరిన్ని పదోన్నతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోడూరు వెంకటేశ్వర రావు, మంద వెంకటేశ్వర్లు, హనుమంతు రాజు, హేమలత, దొడ్డ శ్రీధర్, నవీన్, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మేకల వెంకట్రావు వెజెల్ల రంగారావు, కాకర్ల వెంకటేశ్వర రావు, రామిషెట్టి రామకృష్ణ, పాలే టీ నాగేశ్వర రావు, రమజాన్ పాషా, సాధు శరత్ బాబు, తమ్మినేని హనుమంతు రావు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి మండల కేంద్రంలో అధ్వానంగా రోడ్లు





## -గుంతలమయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం రోడ్డు

## -మసీద్ సెంటర్లో ప్రమాదకరంగా రోడ్డుపై గుంటలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో పాత బస్టాండ్ నుండి భక్త రామదాసు ధ్యాన మందిరం వరకు గ్రామపంచాయతీ నుండి హైస్కూల్ వరకు పాత పోలీస్ స్టేషన్ ఏరియాలలో సిసి రోడ్లు గుంటలు మయంగా మారింది. భక్త రామదాసు ధ్యాన మందిరానికి అలాగే మంది పర్యాటకలు వస్తుంటారు. రోడ్లు గుంటలు బురద మాయంగా మారినాయి పాలకొల్లు పట్టించుకోవడం లేదు. అనాసాగరం మజ్జిగూడెం సదాశివపురం గ్రామవాసులు మసీదు సెంటర్ ముళ్ళ మీద గుంటలతో ఫీవర్ ఇబ్బందులు పడుతున్నారు.మండల అధికారులు మంత్రి సైతం నేలకొండపల్లి మండల కేంద్రంలో అంతర్గత రోడ్లను పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.

# జై భీమ్ ఆటో యూనియన్ లో ఎటువంటి ఉప సంఘాలు లేవు.....



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ లో ఎటువంటి ఉపసంఘాలు లేవని సొసైటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గూడా నర్సింగరావు అన్నారు. శనివారం భువనగిరి ఆర్టీసీ బస్టాండ్ లో జై భీమ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సొసైటీ అధ్యక్షునిగా పనిచేసిన వ్యక్తి కొంతమంది ఆటో రంగానికి సంబంధం లేని కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లుగా కార్యక్రమం చేసి తప్పుదోవ పట్టించారన్నారు. ఈ విషయంపై జిల్లా సొసైటీల రిజిస్ట్రర్కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. ఇటువంటి రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘంగా ఉండకూడదనే నిబంధనను ఉల్లంఘించిన కాయపాక పరమేష్ను సొసైటీ నుండి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి కొమ్ము జగదీష్ బాబు, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు ఎండి సిద్ధిక్, యాట మధు, పి. దశరథ, వినయ్, పరకాల నరేష్, మంద వెంకటేష్, బక్కన ఉప్పలయ్య, మాటూరి నాగరాజు, నగేష్, శ్యామల రఘుపతి, పొట్ట నరేష్, బసాని నవీన్, మోసిన్, ఎస్కే నిజాం తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వడ్ల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

ఈరోజు భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో %×ఖూ% వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీది చంద్రకళ వీరస్వామి, గోదా మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రావి వేణుగోపాల్ రెడ్డి, కానుకుంట్ల బాబురావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కానుకుంట్ల కొండల్, తాళ్లపల్లి బాలకృష్ణ, ఆకారం గణేష్, చిన్నపాక బాలస్వామి, అశోక్ రెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# మరో వరల్డ్ రికార్డు కోసం సిద్ధమవుతున్న శ్రీ చైతన్య విద్యార్థులు..

## గణిత శాస్త్రం లో ప్రావీణ్యం సంపాదించడమే లక్ష్యం

## ప్రిన్సిపాల్ యు.వాణి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శ్రీ చైతన్య యాజమాన్యం గణిత శాస్త్రానికి సంబంధించిన 600 సూత్రాలను అవలీలగా చెప్పగలిగే పిల్లలను తయారు చేసి మూడో వరల్డ్ రికార్డ్ ఈ నవంబర్ నెలలో సాధించబోతున్నారని చెప్పడానికి గర్వకారణంగా ఉందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ యు.వాణి తెలిపారు.నల్లగండ్ల బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గణిత శాస్త్రానికి సంబంధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ పిల్లల్లో ఎంతో మేధాశక్తిని పెంపొందిస్తుందని, ఈ తరం పిల్లలకు గణిత శాస్త్రం అంటే ఒక రకమైన భయం ఏర్పడుతుందని, సులువుగా చేసే లెక్కలను కూడా తమ మెదడుకు పదును పెట్టకుండా భూతద్దంలో చూస్తూ ఇతర ఎలక్ట్రికల్ సాధనాలపై ఆధారపడుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలనుంచి దూరం చేయడానికి గణితశాస్త్రం మీద ఒక పట్టును ఏర్పరచడానికి శ్రీ చైతన్య యాజమాన్యం వారు చేస్తున్న అద్భుతమైన ప్రయత్నం.అని వారు గణిత శాస్త్రానికి సంబందించిన 600 సూత్రాలను అవలీలగా చెప్పగలిగే పిల్లలను తయారు చేసిందన్నారు. ఇందులో శ్రీ చైతన్య పాఠశాల, నల్లగండ్ల ప్రీప్రైమరీ, ప్రైమరీ మేవరిక్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆర్. ఐ. అనిత మాట్లాడుతూ ఇంతకు ముందే మా స్కూల్ విద్యార్థులు రెండు సార్లు వరల్డ్ రికార్డ్ లో పాల్గొన్నారని, పిరియాడిక్ టేబుల్ పై చేశారని, రెండోసారి 100 వరకు మ్యాథమెటిక్ టేబుల్ పై ఇప్పుడు అప్ టూ 600 వరకు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డులో విద్యార్థులు విజయకేతనం ఎగురవేయాలని ధీమా వ్యక్త%శీ% చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి మహత్తర అవకాశం కల్పించిన శ్రీ చైతన్య సీఓఏ పుష్పవల్లి కి, ఏజీఎం శివరామకృష్ణ కు, ఆర్. ఐ. అనిత కు, నల్లగండ్ల ప్రిన్సిపాల్ వాణి కి, అకాడమీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ కు, నల్లగండ్ల ప్రైమరీ ఇంచార్జ్ అమలకు, ప్రాథమిక విభాగానికి చెందిన ఉపాధ్యాయులకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు పోటీలో పాల్గొనే విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# బిసి, ఎస్సి, ఎస్టీలకై నిర్మించిన భవనాలను ఉప యోగంలోకి తెండి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బిసి, ఎస్సి, ఎస్టీల కోసం నిర్మించిన భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ బిసి, ఎస్సి నాయకులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఆయా సామాజికవర్గాలకు గాను ఒకొక్క కోటి రూపాయలు వెచ్చించి అంబేద్కర్ భవన్, జ్యోతిరావు పూలే భవన్, సంత్ సేవాలాల్ భవనాలు నిర్మించి నిరుపయోగంగా ఉంచారని పేర్కొన్నారు. ఆయా సామాజిక వర్గాలు సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించలేదని వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయా సామాజిక వర్గాల కార్యక్రమాలకు ఓపెన్ చేయాలని కోరుతూ మున్సిపల్ డిఇఇ వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. ఆయా హల్లలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుని కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోతుగంటి కాశి, దాశరాజు జయరాజు, జ్వాల వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్, కోల సైదులు, చేగొండి మురలియాదవ్, వస్కుల భరత్, వి.సుధీర్ కుమార్, తిరుమలగిరి అంజి, జి.నాగేశ్వరరావు, వస్కుల కిరణ్, జి. ఇమ్మనీయల్ పాల్గొన్నారు.

# తాళ్లకుంట చెరువును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని అయినా పూర్ గ్రామానికి చెందిన తాళ్లకుంట చెరువు శిఖం భూమిని కొంతమంది ఆక్రమించిన సాగుచేసిన భూమి విషయంపై శనివారం డిఈ శ్యామ్, ఏఈ శశిధర్ రెడ్డి లు గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలసి తాళ్ల కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ తాల్లకుంట చెరువును ఆక్రమించిన భూమి సర్వే కోసం రెవెన్యూ వారికి దరఖాస్తు చేశామని, ఇరిగేషన్ మరియు రెవెన్యూ రెండు డిపార్ట్మెంట్లు కలిసి సోమవారం నుండి సర్వే ప్రారంభిస్తామని, పూర్తిగా సర్వే చేసి చెరువు శిఖం ఎఫ్టి ఎల్ పరిధిలో ఉన్న భూమి మొత్తానికి హద్దులు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అప్పగిస్తామని డిఈ శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లం బాలయ్య, దండు నర్సింలు, బక్కి రాందాస్, మల్లం శేఖర్, రేగోటి చంద్రయ్య, పాశం చంద్రయ్య, దేవరాయ ప్రభాకర్, తేలు బాలయ్య, తేలు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం తూకాల్లో తేడాలు రానివ్వద్దు

## – ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి
## – నకిరేకల్ ఎమ్మెలే వేముల వీరేశం





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాం తూకాల్లో తేడాలు రానివ్వద్దని, ఈ విష యమై రైతుల నుంచి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని నకిరేకల్ ఎమ్మెలే వేముల వీరేశం కేంద్రం నిర్వాహకు లను హెచ్చరించారు. రామన్నపేట మండలంలోని కుంకుడుపాముల, ఎన్నారం,పల్లివడ, మునిపంపుల,దుబ్బాక,రామన్నపేట, బోగరం, నిధానపలి ్ల,ఇంద్రపాల నగరం,సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో ఐకేపీ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఐకేపీ సిబ్బంది, తాసీల్దార్లు, వ్యవసాయ అధి కారులు నిరంతరం కేంద్రాలను పర్యవేక్షిస్తూ కొనుగోళ్లు వేగంగా సాగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల్లో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు.రైతులు దళాలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పూస బాలమని బాలనర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పూస బాలకిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృద్విరాజ్, మేడి రవిచంద్ర, గాదె శోభ,కునూరు సాయి కుమార్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, ఎండి జమీరుద్దీన్, కడమంచి సంధ్యా స్వామి, ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్ కుమార్, నోముల విష్ణు,ఉప సర్పంచ్ గార్ధసు సురేష్, గోపాల్ రెడ్డి, బంధారపు వెంకటేష్, కాటేపల్లి యాదయ్య, మిర్యాల వెంకన్న, మండల జానీ, మేకల నరేష్, పబ్బు మంచెందర్, రుద్రాల తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు ప్రయాణిస్తేనే అభివృద్ధి సాధ్యం -సామాజికవేత్త డాక్టర్ బైరి నరేష్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు ప్రయాణిస్తేనే అభివృద్ధి సాధ్యమని సామాజికవేత్త డాక్టర్ బైరి నరేష్ అన్నారు.నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పార్క్ లో తెలంగాణ అపర మేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా జ్ఞానవంతులను ప్రోత్సహించాలని కోరారు. బిఆర్ అంబేద్కర్ ఆశయాలకి అనుగుణంగా యువత వ్యసనాలను మూఢనమ్మకాలను వదిలేసి విజ్ఞానాన్ని సంపాదించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. దివ్యమూర్తి వంటి మేధావులను ప్రభుత్వం గుర్తించి ఆయనకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచే విధంగా అవకాశాన్ని కల్పించాలని కోరారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో విద్యావంతులు ముందుండాలని అన్నారు. నేలకొండపల్లి గడ్డమీద పుట్టిన భక్త రామదాసులా ప్రకృతి వైద్యుడు రామచంద్రరావు లా దివ్యమూర్తి కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బూర సైదారావు ప్రీతీ బొడ్డు బాబురావు జ్ఞాన రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను పారద్రోలాలి

## పాఠశాల హెచ్ఎం అయోధ్య

**చేర్యాల అక్టోబర్ 19 అక్షిత ప్రతినిధి:**




మూఢనమ్మకాలను పారద్రోలి, పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అయోధ్య తెలిపారు. శనివారం మండలంలోని ఆకునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల (పీటీఎం) హెచ్ఎం ఎం. అయోధ్య అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు హాజరు, ప్రగతిని గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలను పారద్రోలి పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచడం ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు నరేష్ సైన్స్ ప్రయోగాల ద్వారా తల్లిదండ్రులు, పిల్లలకు కళ్లకు కట్టినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ మెంబర్ అందె అశోక్, ఉపాధ్యాయులు రాధాబాయి, శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజయ్య, సమ్మయ్య, సరోజినీ దేవి, నరేష్, భవాని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.